

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 26 నవంబర్ 2024 16 పేజీలు


### రైతుబంధుపై త్వరలోనే

# విధానపరమైన నిర్ణయం

- డిఫాల్టర్ మిల్లులు వెంటనే సెటిల్ మెంట్ చేసుకోవాలి
- బిఆర్ఎస్ సంబరం కాంగ్రెస్ ఓడిపోయినందుకా...? బిజెపి గెలిచినందుకా...?
- రైతుకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అండ
- బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**సూర్య, హుజురాబాద్**

దేశానికి రైతే వెన్నెముక అని నమ్మే పార్టీ కాంగ్రెస్ అని, రైతుబంధు పేరు మీద ప్రజల సొమ్మును వృధా చేసిన గత ప్రభుత్వ విధానాలను సరిచేసి త్వరలోనే రైతుబంధుపై విధానపరమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఆది నుండి నేటి వరకు రైతు ప్రయోజనాల కోసమే అనేక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సైతం ఒకేసారి లక్ష రూపాయల వ్యవసాయ రుణాలను మాఫీ చేసిన విషయం తెలిసిందే అని అన్నారు. రైతులు సమగ్రంగా అభివృద్ధి చెందడం కోసం ప్రణాళిక బద్ధంగా ఆలోచించి వారికి కావలసిన అనేక ప్రయోజనాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. పదావుగా ఉన్న (మిగతా 2లో)

### జిల్లాలో ఏసీబీ అధికారుల

# వరుస దాడులు

- అయినా మారని అవినీతి తిమింగలాల తీరు..
- వారం వ్యవధిలో ఏసీబీకి చిక్కిన ముగ్గురు అధికారులు
- ఏసీబికి చిక్కిన ఎస్ఆర్ఎస్పీ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్





**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఇటీవల కాలంలో పెద్దపెల్లి జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం రేపుతు న్నాయి. వరుస దాడులు చేస్తూ అవినీతి అధికారుల భరతం పడు తున్న ప్పటికీ కొంతమంది లంచగొ ండిలా తీరు మాత్రం మారడం లేదు. ప్రభుత్వ అధి కారులు అంటే ప్రజల కోసం పనిచేయాలి సమస్యతో తమ వద్దకు వచ్చిన వారికి న్యాయం జరిగేలా చూడాలి. ఇలా సమస్యలతో వచ్చే వారి పట్ల ఎంతోమంది అధికారులు స్పందిస్తూ వారి విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నారు. అయితే కొంతమంది అవినీతి సొమ్ముకు అలవాటు పడి ప్రజలను లంచాల కోసం పట్టిపీడిస్తున్నారు. ఇలాంటి వారి భరతం పట్టేందుకు ఏసీబీ అధికారులు వరుస దాడులు చేస్తున్నారు. గత మంగళవారం అంతర్గం మండల ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఓ ఇసుక ట్రాక్టర్ యజమాని నుండి 12000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. అయితే ఈ ఘటన మరువకముందే పెద్దపల్లి జిల్లా ఎస్ఆర్ఎస్పీ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (మిగతా 2లో)

### పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన

# రామగుండం సిపి



**సూర్య ఓదెల**

పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ సోమవారం రోజు సందర్శించారు. ఆయనతోపాటు పెద్దపల్లి డిసిపి చేతన ,ఏసిపి జి కృష్ణ ఉన్నారు. పోలీస్‌స్టేషన్‌ను సందరి్శంచిన ఆయన స్టేషన్‌కు సంబంధించిన (మిగతా 2లో)

### భాషతో పాటు

# భావ వ్యక్తీకరణ ముఖ్యం

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు భాషతోపాటు భావవ్యక్తీకరణ, విషయం పట్ల అవగాహన చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను టి.ఈ.డి (technology entertainment design) “స్టూడెంట్స్ టాక్” కార్యక్రమానికి పంపేందుకు గాను పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి లో ఎంపిక కార్యక్రమం(మిగతా 2లో)



### రైతన్నల

# అరిగోస

- కల్వల ప్రాజెక్ట్‌లో నీరు లేక వెలవెల
- కల్వల ప్రాజెక్ట్‌ను పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేపడుతున్న రైతన్నలు

**సూర్య, వీణవంక:**

వీణవంక మండలంలోని కల్వల ప్రాజెక్ట్ లో నీరు లేక వెలవెలబోతుంది. గత 2 సంవత్సరముల క్రితం వర్షాకాలంలో ప్రాజెక్టుకు గండి పడింది. ప్రజా ప్రతినిధుల ఆదేశాలతో అధికారులు అప్పటికప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేసి రైతులకు సాగు నీరు అందించారు. మళ్లీ ఈ వర్షాకాలంలో వరద ఉధృతి పెరగడంతో రింగ్ బండు తెగి నీరు క్రిందకి పోతుంది. ఇప్పటివరకు గండి పడిన ప్రాజెక్టును స్థానిక ప్రజాప్రతినిధులు పరిశీలించిన మరమ్మత్తులు (మిగతా 2లో)



# రైతుబంధు పై త్వరలోనే విధానపరమైన నిర్ణయం

(మొదటి పేజి తరువాయి)

భూములకు, రాళ్లు రప్పలు, గుట్టలు ఉన్న భూములకు, రియల్ ఎస్టేట్ జరిగే భూములకు కూడా గత ప్రభుత్వం రైతుబంధు పేరిట ప్రజల సొమ్మును బడా బాబులకు కట్టబెట్టిందని అన్నారు. రైతుబంధు పేరు మీద గత ప్రభుత్వం చేసిన వృధా డబ్బులను అరికట్టి నిజమైన రైతుకు మాత్రమే పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని, దానికి త్వరలోనే బీజం పడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తొలినాళ్లల్లో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం టిఆర్ఎస్ కు అప్ప చెబితే 4 లక్షల కోట్ల అప్పుచేసి కాళీ ఖజానా కాంగ్రెస్ కు అప్పగించిందని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక్కొక్కటిగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మార్చుకుంటూ ఒక్కొక్క రంగాన్ని ఆదుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం, రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు బిల్లును అందజేస్తుందన్నారని అన్నారు. అర్హులైన వారు ఎవరైనా గృహ జ్యోతి పథకం వర్తించకపోతే అధికారులకు ఫిర్యాదు చేస్తే మార్పులు, చేర్పులు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని, కుల గణన ప్రభుత్వం చేపడుతుందని, ఇప్పటి వరకు మీ ఇంటికి సర్వే అధికారులు రాకపోతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తే సర్వే జరుగుతుందని అన్నారు. హుజురాబాద్ మార్కెట్ కోసం ఈ ప్రాంతా అభివృద్ధి కోసం కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు కేతిరి సుదర్శన్ రెడ్డి విగ్రహం ఏర్పాటు విషయం ఆలోచించాలని అన్నారు. ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే అభినందించాల్సిన ప్రతిపక్షాలు కాళ్లల్లో కట్టెలు పెట్టినట్లుగా అనవసరమైన విషయాలను అబద్దాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు. మహిళలను కించపరిచే విధంగా వీడియోలు వైరల్ చేస్తున్నారని అన్నారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా ఉండి ఏక బిగిన రెండు లక్షల వరకు ఉన్న రైతులను రుణమాఫీని ప్రభుత్వం చేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి రుణమాఫీ కాలేదని, దీనిని గోరంతలు కొండంతలు చేసి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చే విధంగా పిచ్చి ప్రయత్నాలు టిఆర్ఎస్, బిజెపి చేస్తుందని అన్నారు. ప్రజలు అలాంటి వారి మాటలు నమ్మరని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే రాష్ట్రం వరి పంట ఎక్కువ సాగైందని, గత ప్రభుత్వం చెప్పేదని కానీ ఈ ఏడాది కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీరును వాడకుండా వరి పంట బాగా పండిందని అన్నారు. కొనుగోలు ప్రక్రియను కూడా ప్రభుత్వం ఈసారి ముందుగానే ఏర్పాటు చేసిందని, కొంతమంది మిల్లర్లు కావాలని ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి వివిధ పోస్టులను వైరల్ చేస్తున్నారని అన్నారు. 20 వేల కోట్ల రూపాయలను మిల్లర్లు ప్రభుత్వానికి బాకీ పడ్డారని అన్నారు. డిఫాల్ట్ గా ఉన్న మిల్లర్లు ప్రభుత్వం వద్దకు వెళ్లి సెటిల్ మెంట్ చేసుకొని ఖజానాలో బకాయిలు చెల్లించాలని అన్నారు. మిల్లులకు అలాట్ మెంట్ చేయలేదని అన్నారు.

**కాంగ్రెస్ ఓడినందుకా...? బిజెపి గెలిచినందుకా....?**

మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడినందుకు టిఆర్ఎస్ సంబర పడుతుందా.... ? బిజెపి గెలిచినందుకు సంబర పడుతుందా టిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు స్పష్టం చేయాలని పొన్నం ప్రభాకర్ అన్నారు. గల్లీలో కుస్తీ..... ఢిల్లీలో దోస్తీ విధంగా బిఆర్ఎస్, బిజెపి ల పరిస్థితి ఉందని అన్నారు. ఎంతో కాలంగా కాంగ్రెస్ చెప్పినట్లుగా బిజెపికి టిఆర్ఎస్ ' బీ ' టీం అని ఈ ప్రకటన ద్వారా స్పష్టం అవుతుందని అన్నారు. మహారాష్ట్రలో ఒక్క సీటులో కూడా పోటీ చేయలేదని, ఒక్క సీటులో గెలవలేదని, సున్నా సీట్లు గెలిచిన టిఆర్ఎస్ నాయకులు ఎగిరెగిరి పడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వేములవాడ దేవస్థానానికి అప్పటి సీఎం కేసీఆర్ 100 కోట్లు కేటాయిస్తారని చెప్పి నిధులు కేటాయించక మోసం చేశారని, కానీ ఏ వాగ్దానం చేయక సీఎం రేవంత్ రెడ్డి నిధులు కేటాయించి పనులు ప్రారంభించారని అన్నారు. నిత్య అన్నదాన పథకం కోసం 35 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని ఆయన అన్నారు. అవాస్తవాలు ప్రచారం చేయకుండా నిజమైన ప్రజాపాలన కోసం ప్రతిపక్షాలు చేయూతనివ్వాలని ఆయన కోరారు. కాంగ్రెస్ నాయకులకు ఎలాంటి ఇబ్బంది లేదని, మీరు పార్టీ కోసం చేసే కృషి మీకు మంచి గుర్తింపు వస్తుందని, నామినేటెడ్ పదవులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఆర్డిఓ రమేష్ బాబు, టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, తోట రాజేంద్రప్రసాద్, కర్ర భగవాన్ రెడ్డి, సొల్లు బాబు, పుష్పలత, కొరు సుగుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల అరిగోస



(మొదటి పేజి తరువాయి)

నోచుకోవడం లేదని, గతంలో తెలంగాణ ప్రభుత్వంలో ఉన్నప్పుడు పాడి కౌశిక్ రెడ్డి మాటలకే పరిమితమయ్యారని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఇంచార్జీలో మంత్రులు ఎన్నో మాటలు చెప్పి మరమత్తులకు నోచుకోలేదని స్థానికులు ఆరోపించారు. ప్రజల బాగోగులు చూసుకోవలసిన ప్రజా ప్రతినిధులే ప్రజలను పట్టించుకోకపోతే తమ సమస్యలను ఎవరికి చెప్పుకునేది అని రైతులు ఆవేదన చెందుతున్నారు. కల్వల ప్రాజెక్ట్ మానకొండూరు నియోజకవర్గం కల్వల శివారులో నిర్మించబడి ఉంది. ప్రాజెక్టు కింద సాగు భూమి హుజురా బాద్ నియోజకవర్గం వీణవంక మండలంలోని మల్లన్న పల్లె, బ్రాహ్మణపల్లి, వీణవంక, రామకృ ష్ణాపూర్, పోతిరెడ్డిపల్లి, విలాసాగర్ వైపు ఉంది. ఓవైపు అధికార పార్టీ ఎమ్మెల్యే, మంత్రులు, మరో వైపు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నారు. ఈ ప్రాజెక్టు మరమ్మత్తుల్లో ఎవరు పట్టించుకోక పోవ డంతో తమ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాజెక్టు కింద సుమారు 5 వేల ఎకరాల భూమి సాగు అవుతుంది. గద్దపాక కు చెందిన 80 మత్స్యకార కుటుంబాలు ఈ ప్రాజెక్టు మీద ఆధారపడి జీవనోపాధి పొందుతున్నాయి. ఈ ప్రాజెక్టు మరమ్మత్తులు చేయకపోతే తమ కుటుం బాలు వీధిన పడతాయని మత్స్యకారులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రాజెక్టు మరమ్మత్తులు చేసి మత్స్య కారులను, రైతులను ఆదుకోవాలని వారు కోరు తున్నారు. మరమ్మతు చేయకపోవడంతో మళ్లీ గండిపడి నీరు వృధాగా దిగువకు పోతుంది. శంకరపట్నం మండ లం కల్వల శివారులో ప్రాజెక్టును నిర్మించారు. గత సంవత్సరం వర్షాకాలంలో కురిసిన భారీ వర్షా నికి ప్రాజెక్టుకు గండి పడింది. ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు అధికారులు అప్పటికప్పుడు ప్రాజెక్టు గండికి తాత్కాలిక మరమ్మతులు చేశారు. ప్రాజెక్టు కింది రైతులు గత సంవత్స రము ఖరీఫ్, రబీ రెండు పంటలు పండించు కున్నారు. కానీ ఈ వర్షాకాలం లో కట్టకు మళ్ళీ గండి పడటంతో నీరు వృధాగా దిగువకు పోతు ంది. గొలుసు కట్టు చెరువుల వివరన కల్వల ప్రాజెక్ట్ గొలుసు కట్టు చెరువుల ద్వారా ఏర్పడిన వాగుల నుండి వచ్చే వరద నీటిని ఒడిసి పట్టి రైతులకు సాగునీరు అందించేందుకు, భూగర్భ జలాల సంరక్షణకు కల్వల శివారులో ఈ ప్రాజెక్టును గొలుసు కట్టు చెరువులకు అనుసంధా నంగా నిర్మించారు. శంకరపట్నం మండలంలో కురిసిన వర్షపు నీరు గొలుసుకట్టు చెరువుల ద్వారా ఏర్పడిన వాగులు, ఒర్రె ల ద్వారా వచ్చే నీరు కల్వల శివారులో నిర్మించిన ఈ ప్రాజెక్టు లోకి చేరుతాయి. ఈ ప్రాజెక్టు ద్వారా శంకర పట్నం, వీణవంక మండలంలోని సుమారు 3500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ వర్షాకాలం గండి ద్వారా వచ్చే నీటితో పంట పొలాలు సాగు చేశారు. ఎగువ నుంచి వచ్చే నీరు ఆగిపోతే పంటలు ఎండే ప్రమాదం ఉంది. ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టకపోతే యాసంగి సీజన్ లో ప్రాజెక్టు కింద భూములు బీడు భూములుగా మారి పరిస్థితి నెలకొంది.

**నాయకులు ఇచ్చిన మాట మరిచారా.....**

గత సంవత్సరం ప్రాజెక్టుకు గండిపడినప్పుడు అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీతో పాటు వివిధ పార్టీల నాయకులు ప్రాజెక్టును పరిశీలించి హామీలు ఇచ్చారు. నెరవేర్చడంలో విఫల మయ్యారు.గత ప్రభుత్వ హయాంలో అప్పటి మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి తో పాటు తదితరులు గండి పడిన ప్రాజెక్టును సందర్శించారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ 1970లో దంగు సున్నము రాళ్లతో కట్టిన ప్రాజెక్ట్ ఇసుక మెటల్ పెట్టి ప్రాజెక్ట్ కింద క్యాల్షియం డిపాజిట్ కావడంతో నీరు లీకై గండి పడిందని అన్నారు. భారీ నీటిపారుదల శాఖ ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఉందని, ఈ విషయాన్ని కేసీఆర్ వద్దకు తీసుకెళ్లి ప్రాజెక్టును డిజైన్ చేసి వచ్చే వర్షాకాలం వరకు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**అధికారులు బాధ్యతలు విస్మరించారా....?**

ప్రాజెక్టుకు గండిపడి నీళ్లు వృధాగా పోతున్న ప్రభుత్వము, అధికారులు బాధ్యతలు విస్మరించారని, వెంటనే ప్రాజెక్ట్ పనులు పూర్తిచేసి తమను ఆదుకోవాలని కోరారు.

# జిల్లాలో ఏసీబీ అధికారుల వరుస దాడులు

(మొదటి పేజి తరువాయి)

20000 లంచం తీసుకుంటూ సోమవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. వివరాలలోకి వెళితే జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో కాంట్రాక్టు వర్క్ చేసిన తమ్ముడు బోయిన శ్రీనివాస్ యాదవ్ తను పూర్తి చేసిన కాంట్రాక్టు బిల్లు ఎంబి రికార్డు కోసం నీటిపారుదల అసిస్టెంట్ ఇంజనీర్ ఓంకారం నర్సింగరావును సంప్రదించగా 20వేల రూపాయలు లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు. దీంతో శ్రీనివాస్ యాదవ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా సోమవారం ఉద యం కలెక్టరేట్ ముందు ఉన్న జిరాక్స్ సెంటర్ వద్ద లంచం తీసుకుంటున్న నర్సింగరావును ఎసిబి డి.ఎస్.పి రమణమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది వలపన్ని పట్టుకున్నారు. అనంతరం కలెక్టరేట్ లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయానికి తరలించి పలు రికార్డులను పరిశీలించారు. విచారణ అనంతరం ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు డిఎస్పి రమణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో, లేదా పనులు చేయ డానికి లంచాలు డిమాండ్ చేసిన అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు సమాచారం అందించాలని కోరారు.

# భాషతో పాటు భావ వ్యక్తీకరణ ముఖ్యం

(మొదటి పేజి తరువాయి)

నిర్వహిస్తున్నారు. మండల స్థాయిలో ప్రభుత్వ విద్యార్థుల ఎంపిక కార్య క్రమం మంకమ్మ తోటలోని ప్రభుత్వ (దనగర్వాడి) పాఠశాలలో సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో సంభాషి ంచారు. తెలుగుతో పాటు ఆంగ్లభాష కూడా నేర్చుకోవడం చాలా ముఖ్య మన్నారు. మన భావాలను సంస్కృతిని ప్రపంచం ముందుకు తీసుకు వెళ్లేందుకు ఆంగ్లభాష తోడ్పడుతుందని తెలిపారు. టీఈడీకి ఎంపిక కాకపోయినా విద్యార్థులు ఇప్పుడు నేర్చుకున్న విషయాలు వారికి జీవితంలో ఉపయోగపడతాయని తెలిపారు. ఓటమితో నిరాశపడకుండా ప్రయత్నిస్తే విజయం తప్పక సాధిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలిక ఎప్పటికైనా ప్రపంచ వేదికపై ఉపన్యాసం ఇవ్వాలని తన కోరికగా ఆకాంక్షి ంచారు.ప్రపంచ స్థాయిలో విద్యార్థుల ఉపన్యాసానికి వేదికగా ఉన్న టీ.ఈ. డికి ఎంపిక కోసం మొట్టమొదటిసారిగా కరీంనగర్ జిల్లా నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పంపేందుకు ఈ ఎంపిక కార్యక్రమం నిర్వహి స్తున్నారు.ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, మండల విద్యాధికారి అబ్దుల్ అజీమ్, సర్వ శిక్ష అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన రామగుండం సిపి

(మొదటి పేజి తరువాయి)

రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదుల విషయంలో త్వరగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే చూడాల న్నారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడిన ఆయన సిబ్బందికి సంబంధించిన వివరాలు అడిగిన ఆయన ఇబ్బందుల గురించి ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలు భౌగోళిక పరిస్థితుల గురించి ప్రజల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీట్స్ ఇళ్లను ఇంపార్టెంట్ పాయింట్లు తప్పనిసరిగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. గంజాయి, గుడుంబా, మత్తు పదార్థాలపై నిఘ ఉంచాలని, అదేవిధంగా ప్రజలతో మంచి సంబంధాలు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారెడ్డి ,ఎస్ఐ అశోక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రాజన్న గోశాలకు వరి గడ్డి విరాళం

సూర్య వేములవాడ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంకు చెందిన గోశాలకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కన్నాల రాములపల్లికి చెందిన శ్రీ జానకి రామ ట్రాక్టర్ అసోసియేషన్ వారు20 ట్రాక్టర్ ల గడ్డిని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాలలో కోడెలకు గడ్డిని వితరణ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల సిబ్బంది, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలుపర్చాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు



**సూర్య.ఇల్లంతకుంట**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలుపు కోసం వాగ్దానం చేసిన హామీలన్నిటిని వెంటనే అమలు పర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు కోరారు. సోమవారం మండలంలోని పొత్తూరు గ్రామంలో సిపిఐపార్టీ లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల కార్యదర్శి భూంపెల్లి భూంరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,జిల్లా కార్యవర్గ సభ్యుడు మంద సుదర్శన్లు హాజరయ్యారు.అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సభ్యత్వం చేయించినట్టుగానే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇల్లంతకుంటలో ప్రారంభించడం జరిగిందని,డిసెంబర్ 26 నాటికి కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు కావస్తోందని తెలిపారు.100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్రజెండాలను ఎగరేయడం, అమరుల స్తూపాల వద్ద నివాళులర్పించడం, అమరుల చరిత్రను వెలికితీస్తూ ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ దేశ స్వతంత్రం కోసం పోరాడింది వర్లీ పోరాటం, ముఖ్యంగా చరిత్రలో లిఖించిన తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వం లోనే జరిగిందన్నారు. 10 లక్షల ఎకరాల భూమి పేదల వశమైందని, 3000 గ్రామాలు విముక్తి చేయబడ్డాయని తెలిపారు.దేశముఖ్‌లు, జమీందారులు, భూస్వాములకు వ్యతిరేకంగా మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మూలంగానే తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమాల మూలంగానే తెలంగాణ ఏర్పడిందన్నారు. కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ వనరులను కొల్లగొట్టి ఆదాని,అంబానీలకు దోచి పెట్టే విధంగా ప్రభుత్వం కొనసాగుతున్నదని విమర్శలు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో సిపిఐ పోటీ చేస్తుందని, ఈ సంవత్సరం గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వంను జయించి వేలాది మంది కమ్యూనిస్టు కార్యకర్తలను తయారు చేసే విధంగా కమ్యూనిస్టు పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. నియోజకవర్గానికి ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు కట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 3500 ఇండ్లు ఏ మూలకు సరిపోవని,10 వేల ఇండ్లకు ఇవ్వడంతో నిజమైన పేదలందరికీ ఇల్లు కట్టుకోవడానికి అవకాశం వుంటుందన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసినప్పటికీ వారం రోజుల్లో రైతులకు చెల్లించాలని, డబ్బులు అదే విధంగా రైతులకిచ్చిన రైతు భరోసా డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయకార్మిక జిల్లా అధ్యక్షులు సావనపల్లి మల్లేశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, రైతులు, సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగుల వసతి గృహం సద్వినియోగం చేసుకోవాలి

### - వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ జిల్లా మేనేజర్ వి.సుధా రాణి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ మహిళా ఉద్యోగుల వసతి కేంద్రం, సఖి నివాస్ ను సద్వినియోగం చేసుకోవాలని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ జిల్లా మేనేజర్ వి సుధారాణి ఒక ప్రకటనలో కోరారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ ప్రక్కన 31 విశాలమైన గదులతో మహిళా ఉద్యోగుల వసతి గృహం ఏర్పాటు చేశామని, ఆసక్తి గల మహిళలు, విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తన ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు మహిళా ఉద్యోగులకు, పార్ట్ టైం జాబ్ చేసే మహిళలకు, ఏదైనా కోర్సు నందు శిక్షణ పొందే విద్యార్థులకు భోజనం వసతి సౌకర్యంతో కూడిన 31 విశాలమైన రూమ్‌లతో ప్రశాంతమైన వాతావరణంలో తెలంగాణ మహిళ సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల వసతి గృహం మహిళల చే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మహిళా ఉద్యోగుల వసతి గృహంలో 100 మంది మహిళలకు మాత్రమే అవకాశం ఉంటుందని, ఇక్కడ వైఫై మినరల్ వాటర్,సీసీ కెమెరాలతో కూడిన పరిశుభ్రమైన వాతావరణం, భద్రత, విశాలమైన డైనింగ్ హాల్, ప్రత్యేక గదుల సదుపాయము ఉందని అన్నారు. అవివాహిత మహిళలకు, వితంతువులకు చట్టపరంగా విడాకులు తీసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. ఏదైనా కోర్సులలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులకు 20 శాతం సీట్ల రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని, ఈ హాస్టల్‌లో అడ్మిషన్ ఫీజ్ 250 రూపాయలు, నెల వారి ఫీజు వసతి, భోజనం కలుపుకుని 3,500 ఉంటుందని ఆమె వివరించారు. ఆసక్తి గలవారు హాస్టల్లో జాయిన్ అయ్యేందుకు సిరిసిల్ల ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ ప్రక్కన ప్రతినిధిని సంప్రదించాలని, ఇతర వివరాల కోసం 7660022509, 7660022510, 7660022511 ఫోన్ నంబర్లను సంప్రదించాలని మేనేజర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దత్తాత్రేయ ఉత్సవాలకు మంత్రి, ఎమ్మెల్యేకు ఆహ్వానం

**సూర్య బోయినపల్లి**





బోయినపల్లి మండలం వరదవెల్లిలో డిసెంబర్ 14 నుండి 16 వరకు జరిగే దత్త జయంతి ఉత్సవాలకు రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అలాగే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యములను వందవెల్లి దత్తాత్రేయ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. స్వయంభుగా వెలిసిన దత్తాత్రేయని 44వ జయంతి ఉత్సవాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు మూడు రోజులపాటు దత్తాత్రేయ ఆలయానికి వెళ్లేందుకు బోట్ సౌకర్యాన్ని కల్పించినట్లు వారు తెలిపారు.

## అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు

**సూర్య తంగళ్ళపల్లి**



ఇందిరమ్మ కాలనీ శివారులో అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి ఒక జెసిబి, మూడు టిప్పర్లను సీజ్ చేసినట్టు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం

**సూర్య తంగళ్ళపల్లి**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల యొక్క దత్తత గ్రామమైన రాళ్లపేటలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వర్మి కంపోస్టు తయారీ విధానం, వర్మివాష్ తయారీ దానిని ఎలా వాడుకోవాలి,పంటపై దాని ఉపయోగం మొదలుగు విషయాలపై రైతులకు వివరించారు.రైతులకు వర్మివాష్ బాటిల్స్ అందించారు. విద్యార్థులు మట్టి పరీక్ష చేయు విధానం, దానికోసం రైతులు తమ పొలాల్లో మట్టిని ఎలా సేకరించాలి అనేది రైతులకు నేరుగా ప్రదర్శన ద్వారా తెలియచేశారు. గ్రామంలో రైతుల పొలాల నుండి మట్టిని పరీక్ష చేసేందుకు మట్టిని సేకరించారు.ఈ కార్యక్రమంలో దత్తత గ్రామ కమిటీ సభ్యులు డాక్టర్ సతీష్, డాక్టర్ మాధవి, డాక్టర్ సంపత్, కళాశాల ఉపాధ్యాయులు, నాలుగవ సంవత్సరం చదివే అగ్రికల్చరల్ ఎక్సపెరియెన్సియల్ లెర్నింగ్ ప్రోగ్రాం లోని మట్టి విభాగం, వేర్మీ కంపోస్ట్ యూనిట్ విద్యార్థిని విద్యార్థులు, రాళ్ళపేట మాజీ సర్పంచ్ పరుశ రాము, రైతులు దశరథ్, హనుమంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి

### - మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

**సూర్య గంభీరావుపేట**



జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం సరైనదికాదన్నారు. దుండగులను గుర్తించి కఠినంగా శిక్షిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని దోసల చంద్రం డిమాండ్ చేశారు.

## జిల్లా సైకాలజిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రాజన్న సిరిసిల్ల**





రాజన్న సిరిసిల్ల జిల్లా సైకాలజిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పున్నం చందర్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా నూతన అధ్యక్షులుగా ఎలగొండ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా చొప్పదండి శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎలగొండ ఆంజనేయులు మాట్లాడుతూ ఆధునిక సమాజంలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమైనది అన్నారు.సైకాలజిస్టుల సేవలపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సైకాలజిస్టులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సేవలను అందించి మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో ఎవరికైనా మానసిక సమస్యలు ఉంటే తాము ఉచితంగా సేవలందిస్తామని ఆయన వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు రాష్ట్ర సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మోత్కురి రామచంద్రరావు, ఉపాధ్యక్షులు పున్నం చందర్‌లు అభినందనలు తెలిపారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి

### - మూసం రమేష్

**సూర్య, సిరిసిల్ల టౌన్**



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అర్హులై ఉండి, డబుల్ బెడ్ రూమ్‌లు రాని వారికి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్, పట్టణ కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్‌లు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన వారికి డబుల్ బెడ్ రూంలు అందిస్తామని డ్రా తీసి మోసం చేసిందని,పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో అప్పటి మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అందరికీ పట్టాలు అందించి ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇస్తామని 44 మందికి పట్టాలు అందించినట్లు తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ఆగిపోయిందనీ,అధికారులు పట్టాలు ఇచ్చారు కానీ స్థలం ఎక్కడో చూపించలేదని అన్నారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చి నిరుపేదలకు స్థలంతో పాటు ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని ప్రకటించారని ఆ పథకం కింద అర్హులైన 850 మందికి మొదటి ప్రాధాన్యత గుర్తించి వారికి ఇచ్చిన పట్టాల భూమిని చూపించి ఇంటి నిర్మాణనికి ఐదు లక్షలు కేటాయించాలని సిరిసిల్ల ఆర్డీఓ కు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీగా ఆందోళన పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రవెల్లి నాగరాజు,బెజుగం సురేష్, సబ్బని చంద్ర కాంత్,మొర తిరుపతి,నల్ల బాబు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

మంగళవారం 26 నవంబర్ 2024 5

# విజయోత్సవ సభకు స్థల పరిశీలన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

డిసెంబర్ 4న నిరుద్యోగ యువతతో పెద్దపల్లిలో జరుగునున్న విజయోత్సవ సభకు అనువైన స్థలాన్ని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం పరిశీలించారు. డిసెంబర్ 4న పెద్దపల్లిలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవం వేడుకలను డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా డిసెంబర్ 4న పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరుపుతుందని అన్నారు. ఈ



సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పెద్ద కల్వలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వెంటనే జరిగేలా చూడాలని, నాణ్యమైన ధాన్యాన్ని త్వరగా కాంటా వేసి కొనుగోలు చేయాలని, ధాన్యం డబ్బులు రైతులకు సకాలంలో చెల్లించేలా వివరాలను ఓపిఎంఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల**

**సూర్య మంథని**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సూపర్వైజర్లు, సెంటర్ ఇన్చార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లతో సోమవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎఫ్ఎక్యూ నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం, ట్రాన్స్ఫోర్టు, తదితర వివరాలను సెంటర్ ఇన్చార్జీలు ఎప్పటికప్పుడు



రికార్డుల్లో నమోదు చేయాలని అన్నారు. అంతేగాకుండా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపిఎంఎస్ లో నమోదు చేసి వెంటనే ట్రక్ షీట్ జనరేట్ చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకే వరి ధాన్యం పంపించాలని అన్నారు. కేంద్రాలకు కావాల్సిన గన్నీ సంచులు, మిల్లు అలాట్మెంట్లు కొనుగోళ్లకు అనుగుణంగా సమకూర్చుకోవాలని అన్నారు. వర్ష సూచన ఉన్నందున రైతులను అప్రమత్తం చేయడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. కొనుగోలు చేసిన సన్న వడ్లు, దొడ్డు వడ్లను ఒకే లారీలో కాకుండా వేర్వేరుగా మిల్లులకు తరలించాలని సూచించారు. సన్న వడ్లకు ఏఈఓల సర్టిఫికేషన్ తప్పనిసరి అన్నారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ జిల్లా సహకార అధికారి శ్రీమాలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆ తదుపరి శ్రీరాంనగర్, పుట్టపాక వరి ధాన్యం కేంద్రాలను జిల్లా సహకార అధికారి శ్రీమాల తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ఏడిఏ అంజలి, సహకార శాఖ సూపరింటెండెంట్ మోరె శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి. నరేష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ప్యాడీ సూపర్వైజర్లు, సెంటర్ ఇన్చార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకోవడం మన అందరి బాధ్యతగా భావిద్దాం

**- లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆపదలో ఆదుకోవడం మన అందరి బాధ్యతగా భావిద్దామని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గుర్రాల అర్జున్ మిత్రులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని చికిత్స నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్రాల అర్జున్‌కు సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని రామకృష్ణారెడ్డి కోరారు. అర్జున్ మిత్రులు సైతం వీలైనంత అన్ని చందాలు వాసులు చేసి అతనికి చికిత్స చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ లయన్ మత్స్యగిరి రాము, లయన్ జబ్బర్ ఖాన్, లయన్ చొప్పరి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ గా బత్తుల

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 రెసిడెన్షియల్ కమిటీ మెంబర్‌గా ఓసీపీ-2 ఓవర్ మెన్ బత్తుల రమేష్ ను నియమించారు. ఈయనను బ్లాస్టింగ్ సెక్షన్, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఆర్ జి-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఫిట్ సెక్రటరీ మనోహర్, నాయకులు, ఐఎన్టియుసి డెలిగేట్లు పాల్గొన్నారు.

## సర్వే డాటా ఎంట్రీని పకడ్బందీగా పూర్తి చేయాలి

**- జిల్లా పరిషత్ సీఈవో నరేందర్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గ్రామాల్లో నిర్వహించిన సామాజిక కులగనన సర్వే పూర్తి వివరాలను డాటా ఎంట్రీ పగడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సీఈవో పేర్కొన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న డాటా ఎంట్రీని సీఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే నిర్వహించిన సందర్భంలో ప్రతి గ్రామంలో డోర్ లాక్ చేసి ఉన్న వారి వివరాలను ఫోన్ ద్వారా సేకరించి తూచా తప్పకుండా డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో రామ్మోహన చారి, తహసిల్దార్ ఎండి వకీల్, ఎంపీ ఓ గోవర్ధన్, సూపర్వైజర్లు ఏఈ శ్రావణ్ కుమార్, ఏపీవో మంజుల, ఏపీఎం కనుకయ్య, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి తదితరులు ఉన్నారు.

## సెపక్ తక్రా రాష్ట్ర ఉపాధ్యక్షులు పూదరి కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెపక్ తక్రా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన పూదరి సత్యనారాయణ గౌడ్‌ను సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్, రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శెంకేశి రవీందర్, పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం, బీ ఆర్ ఎస్ నాయకులు బుర్ర శంకర్ గౌడ్, రోడ్డ శ్రీనివాస్, మట్ట రాజు సన్మానించారు.

## దేవునిపల్లి జాతర ఆదాయం 14.80లక్షలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని దేవునిపల్లి గ్రామంలో జరిగిన లక్ష్మీనృసింహస్వామి జాతరలో హుండీలను లెక్కింపు పెద్దపల్లి డివిజనల్ దేవదాయశాఖ పరిశీలకులు సుజాత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ముద్దసాని శంకర్ సమక్షంలో జరిపారు. భక్తులు వేసిన కానుకలు, హుండీ, టెండర్లు మరియు సేవ టిక్కెట్ల ద్వారా రూ.14 లక్షల 80 వేల 482 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శంకర్ తెలిపారు. టెండర్ల ద్వారా రూ.5,37,700, టిక్కెట్ల ద్వారా రూ.2,53,006, హుండీ ద్వారా రూ.6,51,226, తైబజార్ ద్వారా రూ.38,650 అలాగే మిశ్రమ బంగారం 480మిల్లి గ్రాములు, వెండి 570గ్రాములు వచ్చినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడ్డుపల్లి సదానందం, మాజీ ఉపసర్పంచ్ బొక్కల సంతోష్, ఆలయ అర్చకులు శ్రీకాంతాచార్యులు, రాజరాజేశ్వర సేవా సభ్యులు సిబ్బంది వున్నారు.

## ఇల్లు కాలింది.. ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఇల్లు కాలిపోయి రోడ్డున పడ్డామని తమకు ఇందిరమ్మ గృహం ఇప్పించాలని కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కంజుల స్వరూప తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. నా యొక్క భర్త అయిన కౌజుల శ్రీనివాస్‌కి మతిస్థిమితం లేక తమ ఇంటికి నిప్పు పెట్టినాడని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీంతో ఇంట్లో సామాగ్రి, నగదు పూర్తిగా కాలిపోయిందని పేర్కొన్నారు. తమ భర్త అనారోగ్యంతో బాధపడుతుండగా అతని చికిత్స నిమిత్తం రూ.10 లక్షల ఖర్చు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. తమకు ఇందిరమ్మ గృహం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అప్పులు తీర్చలేక ఆత్మహత్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన తూడి కుమార్ అనే వ్యక్తి అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి గ్రామానికి చెందిన కుమార్ గత కొన్ని రోజులుగా గుండె సమస్యతో బాధ పడుతుండేవాడు. గుండె సమస్య నయం కోసం ఆసుపత్రిలో ఖర్చుల నిమిత్తం అప్పులు చేశాడు. చేసిన అప్పులు తీర్చలేక తరచు బాధపడుతుండేవాడు. అప్పులు ఇక తీర్చలేనని బెంగతో ఈనెల 25న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ వివరించారు.

## పాన్ కార్డుతో ఆధార్‌ను అనుసంధానం తప్పనిసరి

**- జీఎం మునిగంటి శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఉద్యోగులందరూ ఆదాయ పన్ను శాఖ నిబంధన మేరకు తమ పాన్ కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి. శ్రీనివాస్ కోరారు. ఇప్పటి వరకు బెల్లంపల్లి ఏరియాలో సుమారు 15 మంది ఉద్యోగులు తమ పాన్ కార్డుని ఆధార్‌తో అనుసంధానం చేసుకోలేదన్నారు. దీని జాప్యం కొనసాగితే ఆదాయ పన్ను నిబంధన ప్రకారం అదనంగా 20 శాతం జరిమానా కూడా విధించబడుతుందన్నారు. కావున ఉద్యోగులు వెంటనే తమ పాన్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని ఆయన కోరారు.

## పదోన్నతి పొందిన డీజీఎం కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గని డీజీఎం కొడెం జనార్దన్‌ను సోమవారం పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది సన్మానించారు. మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న జనార్ధన్‌కి యజమాన్యం డీజీఎంగా పదోన్నతి కల్పించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పీఓ లట్టి రవిచంద్ర, జూనియర్ అసిస్టెంట్ శ్యామ్,సంతోష్ శాలువతో సత్కరించారు. అదేవిధంగా గని రక్షణాధికారి రమేష్, సెక్రటరీలు గంగాధర్ మండల కొమురయ్య,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు భూపాల్ రెడ్డి,నవీన్, లక్ష్మీనారాయణ,క్రాంతి, సేఫ్టీ కమిటీ మెంబర్స్ సన్మానించారు.

# ఆశా వర్కర్లను ఆదుకోండి, కనీస వేతనాన్ని అమలు చేయించండి

## - కేంద్రమంత్రికి ఆశా వర్కర్ల వినతి - రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల (ఆశా) న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రబియా బేగం, దోసపాటి సరితతో పాటు పలువురు నాయకులు బండి సంజయ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గత 18ఏళ్లుగా ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్తలుగా పనిచేస్తూ శిశు మరణాలను తగ్గించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నామని, ప్రభుత్వ పథకాలు అమలు, సర్వే కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ కనీస వేతనం అమలుకాక, ఉద్యోగ భద్రత లేక చాలీచాలనీ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు కూడా లేకపోవడంతో అనారోగ్యం పాలైతే ఆసుపత్రి చికిత్స చేయించుకునేందుకు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. తమ సేవలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నెల సరి వేతనం రూ.18 వేలుగా నిర్ణయించి అమల య్యేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరారు. అట్లాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇప్పించాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతినెలా 4 సెలవులు ఇవ్వాలని కోరారు. లెప్రసీ, టీబీ కార్యక్రమాలు నిర్వహిస్తే తగిన డబ్బులు చెల్లించేలా సర్క్యులర్ ఇప్పించాలని వేడుకున్నారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఆశా వర్కర్ల డిమాండ్లు న్యాయ మైనవేనని పేర్కొన్నారు. కనీస వేతనం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు.

# భారత రాజ్యాంగ దినోత్సవన్ని విజయవంతం చేయాలి

## - జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి

**సూర్య తిమ్మాపూర్**

మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రూపొందించి దేశ ప్రజలకు అంకితమించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 26(మంగళవారం)న రాజ్యాంగ దినోత్సవన్ని మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహిస్తున్నామని దీనికిగాను మండలంలోని సీనియర్ అంబేద్కర్ లిస్టులు, మేధావులు,అంబేద్కర్ సంఘల గ్రామ శాఖ అధ్యక్షులు,సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిందని, మన దేశానికి లిఖితపూర్వక రాజ్యాంగం రాయాలని, డాక్టర్ రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చినప్పటికీ ఎవరూ ముందుకు రాలేదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందుకు వచ్చారని, భారత రాజ్యాంగ రచన సంఘం చైర్మన్ గా 1947 ఆగస్టు 29న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నియమించబడ్డారని అన్నారు. భారతదేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలని ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు భారత రాజ్యాంగాన్ని రాసి ఈ దేశానికి అంద జేశారని,దాంతో మనము సర్వసత్తాక, సామ్యవాద, సార్వభౌమాధికార గణతంత్ర రాజ్యాన్ని మనం నిర్మించుకున్నామన్నారు. దీంతో 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, దాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ఒక కొన్ని రోజులుగా రాష్ట్రంలో జాతీయ జెండా వేడుకల్లో కొంతమంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టడం లేదని అన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం గురించి తెలుసుకొని, ప్రజల్లో చైతన్యం చేయుటకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ప్రతి ఇంటికి రాజ్యాంగం పీఠికను ప్రభుత్వం అందజేయాలని, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు తప్పనిసరి చేస్తూ ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.

## విశ్రాంత అటవీశాఖ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య-మానకొండూర్**



కరీంనగర్-వరంగల్ అటవీశాఖ విశ్రాంత గెజిటెడ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం మానకొండూరులో జరిగింది. ఈ సమ్మేళన కార్యక్రమంలో వారు కలిసి పని చేసిన రోజులను గుర్తు చేసుకొని కుటుంబ, ఆరోగ్య పరిస్థితులను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాజీపేట పురుషోత్తం, ప్రధానకార్యదర్శిగా కే. మహేందర్రాజు, ఉపాధ్యాక్షులుగా అశోక్రావు, శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శులుగా వి.పురుషోత్తంరావు, బి.సమ్మిరెడ్డి, కోశాధికారిఎం. ప్రకాశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు నరేందర్రావు, దేవాచారి, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, మదుసుధన్రావు, నరేందర్, ఎంఎ వాహబ్, అశోక్, ప్రమ్సాగర్, సాంబమూర్తి, షకీల్పాష, యాకయ్య, ముఖ్య సలహదారుడు క్రిష్ణారెడ్డి, సలహదారు మల్లారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. అనంతరం అందరూ కలసి సహపంక్తి భోజనం చేశారు.

## సాయిబాబా ప్రధాన ఆలయానికి రూ.51,116 విరాళం

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ప్రధాన ఆలయానికి జిల్లా మత్సకారుల సంఘం అద్యక్షులు పిట్టల వెంకటేష్-లక్ష్మి దంపతులు 51,116 రూపాయలు విరాళంగా అందచేశారు. ఈ విరాళాన్ని సోమవారం ఆలయ ట్రస్టు చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డికి అందజేశారు.ఈ సంధర్భంగా ఆలయ చేర్మేన్ మాట్లాడుతు ఆలయ అభివృద్దిలో బాగంగా ఎవరైన భక్తులు ట్రస్టు సభ్యులుగా చేరాలనుకుంటే ఆలయ ట్రస్టు కమిటీకి తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు కోశాధికారి దండె లింగన్న, జాయింట్ సెక్రటరీ దూస రాము, కార్యవర్గ సభ్యులు దూస లక్ష్మినర్సయ్య, కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, అనుమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థుల విహారయాత్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన సుమారు 250 మంది పదవతరగతి విద్యార్థులు 5 రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్టణం విహారయాత్ర కు వెళ్లారు. ఇందులో భాగంగా విద్యార్థులు కైలాసగిరి,రుషికొండ,ఆర్కే బీచ్, బొర్రా గుహలు,అరకు వ్యాలీ, పద్మపురం గార్డెన్, ట్రైబల్ మ్యుజియం, వెంకటేశ్వర స్వామి దేవాలయం, సింహాచలం, గాలికొండ వ్యూ పాయింట్, కాఫీ తోటలను సందర్శించారు.విద్యార్థులలో ఒత్తిడిని తగ్గించి,మానసికోల్లాసం నింపడానికి ప్రతీ సంవత్సరం విహారయాత్రలకు పంపిస్తామని, దర్శనీయ ప్రదేశాలను సందర్శించడం విద్యార్థులలో నూతనోత్తేజం పెరిగి చదువుపై మరింత ఆసక్తి కనబరుస్తారని విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రబీంద్ర పాత్రో, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అప్పని తిరుపతి

**సూర్య-మానకొండూర్**



బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మానకొండూర్ మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామానికి చెందిన అప్పని తిరుపతిని నియమిస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గండమల్ల ఆనంద్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.కాగా ఆ నియామాక పత్రాన్ని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి చేతుల మీదుగా నియామాక పత్రాన్ని అప్పని తిరుపతి అందుకున్నారు. తన నియామాకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వ ర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, మాడ వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ గౌడ్‌కు ఈ సందర్భంగా తిరుపతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి పట్టణానికి చెందిన ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొనియాడారు.చొప్పదండి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి- సాంబయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ద్వారా చొప్పదండి మున్సిపాలిటీకి 10 లక్షల విలువైన వైకుంఠ రథంను ఎమ్మెల్యే చేతులు మీదుగా సోమవారం అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవలు అభినందనీయమని 10 లక్షల విలువైన వైకుంఠ రథంను మున్సిపల్ కు అందజేయడం గొప్ప విషయమన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ-భూమారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్ కొట్టే అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు,నాయకులు పురం రాజేశం,మునిగాల సుధాకర్, మావురం రాములు, దండె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు పంపిణీ

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం ఊల్లంపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.సోమవారం ఉల్లంపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్,సభ్యులచే క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యతోపాటు,ఆటలల్లో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకే శారీరక, మానసిక పటుత్వం ఎక్కువని నచ్చిన ఆటలల్లో రాణించి మన పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొత్త కైలాసం,కొత్త తిరుపతి,జనవేని అనిల్,సయ్యద్ షరీఫ్, కానవేని శివకుమార్,కోల జీవన్,జెరిపోతుల ప్రవీణ్,చీముర్తి మల్లయ్య,రావుల రవీందర్,పత్తెం తిరుపతి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చీముర్తి విజయలక్ష్మి,పాఠశాల మాజీ చైర్ పర్సన్ సుదగోని,అనిత,ఇరుపాఠశాలల ప్రాధానోపాధ్యాయులు సాదిఖ్ మసర్రత్ అలి,శ్రీనివాస్ రెడ్డి,ఉపాద్యాయులు కాళిదాసు,రాచెల్ ఎలియాస్,కరుణాకర్,రాజు,మరియు బండి రాజ్ కుమార్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువ తరానికి ఆదర్శప్రాయ నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావు

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు ఆదివారం హాజరైన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు వీణవంకలో కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంలో తన టీం రాష్ట్ర అధ్యక్షుడు హరీష్ వర్మ అప్పునిని శాలువాతో సన్మానించి భవిష్యత్ రాజకీయ క్షేత్రంలో వేనుదండగా ఉంటానని మాట ఇస్తూ స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి కూడా హరీష్ వర్మకి అండగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. హరీష్ వర్మ ఆనందాన్ని వ్యక్త పరుస్తూ నమ్ముకున్న నాలాంటి తమ్ముళ్లకు ఇప్పుడున్న ఈ రాజకీయ క్షేత్రంలో ఇంతలా అండగా నిలుస్తున్నటువంటి హరీష్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాలాంటి యువతకు ఇంత పెద్ద ఎత్తున ఆదరణ దొరకడం, రాష్ట్రంలో మారుమూల గ్రామం నుండి పార్టీ కోసం పని చేస్తున్నటువంటి కార్యకర్తలను గుర్తించి వారికి అండగా నిలబడడంలో హరీష్ రావును మించిన నాయకుడు లేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు కాత్రేవుల అజయ్, వొలాల శ్రీకాంత్, వినయ్, యార సుమన్, అజయ్, నరేష్, హరీష్, తిరుపతి, గణేష్, జతిన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కి ప్రభుత్వ విప్ అడ్లూరి పరామర్శ

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామ మాజీ సర్పంచ్ చెన్న పున్నం తండ్రి వీరయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా సోమవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆయన వెంట పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి, నందయ్య తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ పాలక మండలాలతో రైతులకు భరోసా

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్**



ఆది నుండి రైతు పక్షపాతిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలక మండలాలు లేక నిర్వీర్యంగా ఉన్న వ్యవసాయ మార్కెట్లకు కమిటీలు వేసి రైతులకు భరోసా నింపిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుల్లో ఉన్న రైతులను ఆదుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేసిన ఘనత అని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాత్రం లక్ష రూపాయల రుణమాఫీని నాలుగు విడతలుగా చేసిందని, చిత్తశుద్ధికి కాంగ్రెస్ పార్టీ నిదర్శనం అని అన్నారు. ప్రజలకు మేలు చేస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టిఆర్ఎస్, బిజెపి నేతలు అడుగడుగునా అడ్డు తలుగుతున్నారని, వారిని నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని, ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిందని, కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఇంకా కొన్ని మిగిలిపోయాయని అన్నారు. అప్పుల కుప్పగా ఉన్న రాష్ట్రాన్ని అధికారంలో వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి తన పాలన దక్షతతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మారుస్తున్నారని అన్నారు. ఒకటవ రోజున జీతాలు ఇవ్వడం, ఉచిత బస్సుల కోసం ఇప్పటివరకు 3400 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిందని అన్నారు. ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసిన టిఆర్ఎస్ నాయకులైన హరీష్ రావు, కేటీఆర్ లకు మంచి కనబడడం లేదని అన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ పేదల ఆదుకునే పనులు చేస్తుంటే టిఆర్ఎస్ నాయకులకు అక్కస్సు ఎందుకని ఆయన ప్రశ్నించారు. కష్టపడ్డ వారికే కాంగ్రెస్ లో పదవులు దక్కుతాయని, గుర్తుంచుకోవాలని అన్నారు. 500 రూపాయల బోనస్‌ను సన్నవడ్లకు రైతుల అకౌంట్‌లో డబ్బులు పడుతున్నాయని, కానీ కొంతమంది నాయకులు మాత్రం సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా నిజమైన పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అన్న విషయం ప్రజలు గుర్తించుకున్నారని ఆయన అన్నారు. ప్రజా పాలన ఫలాలు ఇప్పుడిప్పుడే ప్రజలకు అందుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఉన్నారు.

## 29న జరిగే దీక్ష దివాస్‌కు భారీగా తరలిరండి

### - మాజీ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్

**సూర్య-మానకొండూర్**



కరీంనగరుకు విజయాల చరిత్ర ఉందని, అందుకే కరీంనగర్ నుండి కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ ప్రారంభించారన్నారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. అంతరం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడ చైర్మన్ జివి రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న జరిగే దీక్ష దివాస్ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భారీగా ప్రజలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తా అని హామీలు ఇచ్చారని, కానీ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయోత్సవలు జరుపుకోవడం చిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలను ప్రజలు సంవత్సరికం దినంగా జరుపుకోబోతున్నారుని చెప్పారు. మునుముందు కాంగ్రెస్ పార్టీ అబద్ధాల ప్రచారాన్ని ప్రజలలో ఎండగడతామని రసమయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, సిద్ధం వేణు, దేవా సతీష్ రెడ్డి, శతారాజు యాదగిరి, పిట్టల మధు, దండబోయిన శేఖర్, పురం అనిల్, రఘు, సందీప్, నెల్లి శంకర్, బోడ శేఖర్, బొల్లం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికైన వాల్మీకి నందిని హై స్కూల్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



T10 టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్‌కు కరీంనగర్‌కు చెందిన వాల్మీకి నందిని హైస్కూల్ నుండి నగవత్ అన్వేష్ నాయక్(ఆల్‌రౌండర్‌గా), మలోత్ రాజేష్ నాయక్(బ్యాట్స్ మాన్‌గా), బుక్య అజయ్ నాయక్(కిపర్‌గా), గూగులోత్ ఆకాష్ నాయక్ (బౌలర్‌గా), గూగులోత్ సంజయ్ నాయక్ (బ్యాట్స్‌మెన్‌గా) సెలెక్ట్ కావడం జరిగింది. దీనికి సంబంధించిన మ్యాచులు లక్నోలో జనవరి 7 నుండి 10 వరకు జరగనున్నాయి. ఇందులో సెలెక్ట్ అయిన విద్యార్థులను వాల్మీకి నదిని హై స్కూల్ కారెస్పాండెంట్ యాదగిరి శేఖర్ రావు, లావణ్య (P.E.T) మేడం, స్థానిక కౌన్సిలర్ అభినందించారు.

## గుర్రం వెంకన్నకు మంత్రి పొన్నం నివాళులు

**సూర్య హుజురాబాద్**



సీనియర్ టిడిపి నాయకులు స్వర్గీయ గుర్రం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను సోమవారం బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంకటేశ్వర్లు తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ , కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు తదితరులు ఉన్నారు.

## ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ కమిటీల కార్యవర్గాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్‌లో సోమవారం హుజురాబాద్ మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కార్యవర్గాలను ఎన్నుకున్నారు. హుజురాబాద్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఇమ్మడి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు కుమార్ స్వామి, ఉపాధ్యక్షులుగా కొమ్ము సిద్దు, కార్యదర్శిగా రొంటాల సిద్ధులను నియమించారు.

**- మహాజన సోషలిస్ట్ పార్టీ కార్యవర్గం**

హుజురాబాద్ ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా శనిగరపు దేవేందర్, ఉపాధ్యక్షులుగా ఆకునూరి అర్జున్, మునిగాల పోచయ్య, దాట్ల బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా తునికి సంజీవ్, కార్యదర్శిగా గజవల్లి రమేష్, చందు లను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ సూపరిండెంట్ కలవల మల్లయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య-మానకొండూర్**



మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామా నికి చెందిన అంగిడి రాజ్ కుమార్ కుమారుడు సాయికుమార్ ఇటీవల అగ్ని ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆదివాసి ఎరుకల తెగ (కుర్రు) ఉద్యోగులసంఘం తరుపున రూ.పదివేలు అందజేశారు. బాలుడు మృతి సంఘటనను రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి లచ్చయ్య, ప్రధాన కార్యదర్శి వొలగత్తుల పోచయ్య అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రేవెల్లి రాజలింగం, రాజయ్య, మానుపాటి రవి, బుచ్చయ్య, జ్యోతి, బిజిలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సౌత్ జోన్ జూడో పోటీలకు వాగ్దేవి విద్యార్థి ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈ నెల 27,28,29వ తేదీలలో మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌లోని ఎల్ ఎమ్ ఎన్ సి యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ అంతర్ యూనివర్శిటీ స్థాయి జూడో ఛాంపియన్ షిప్ పోటీల కు కరీంనగర్ పట్టణంలోని స్థానిక వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన బి.ఎస్సి ప్రథమ సంవత్సరం విద్యార్థి పల్లెపు చందు ఎంపికయ్యాడని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోవింద వరం కృష్ణ విద్యార్థిని అభినందించారు. కళాశాల చైర్మన్ జి కృష్ణ మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులకు విద్యతో పాటుగా పలు రకాల క్రీడల్లో శిక్షణ అందించి, వారిని యూనివర్సిటీ, జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జూడో సౌత్ జోన్ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి పల్లెపు చందుని కళాశాల ప్రిన్సిపాల్ పూరెళ్ల రాజశేఖర్ గౌడ్, పీజీ ఇంచార్జి పి రమేష్, పీడీ ఏ శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

## నియోజకవర్గం లోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

### - చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**



చొప్పదండి నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం ఉప్పరమల్యాలలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ( శీతల దేవి) ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. మాట్లాడుతూ నియోజకవర్గంలోని దేవాలయాల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. దేవాలయాలు సంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవించాలని పోచమ్మ తల్లికి పూజలు చేశామన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర్ సింగ్ వైస్ చైర్మన్ వేముల భాస్కర్, రుద్ర మల్లేషం, పెంచాల చందు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్యా, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వోద్నల యగ్నేష్, అట్లా శేఖర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, మేర్గ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ప్రవళికకు సన్మానం

**సూర్య, వీణవంక**



ముత్యాల ప్రవళిక కనపర్తి గ్రామం నుండి కానిస్టేబుల్ ఎంపికై 9 నెలల శిక్షణ అనంతరం సోమవారం కనపర్తి గ్రామంలోని శివాలయ ఆవరణలో మహాకళ వంశస్థులు ఘనంగా సన్మానించారు. ఇందులో మహాకళ మహేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జయపాల్ రెడ్డి, సదాశివరెడ్డి, రాంగోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రజనీకర్ రెడ్డి, కనపర్తి గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవళిక తల్లిదండ్రులు ముత్యాల హుస్సేన్, తాత ముత్యాల పోచయ్యను ప్రత్యేకంగా అభినందించారు.

## రంగాపూర్‌లో మినీ క్రిస్మస్ వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలోని కల్వరి టెంపుల్ చర్చ్‌లో రెవరెండ్ పి ఆర్ నెల్సన్ ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్చిలో రెవరెండ్ నెల్సన్ బైబిల్ లోని పలు ప్రవచనాలను వివరించారు. ప్రేమ, శాంతి, దయ, గుణాలు పెంపొందించుకొని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. క్రిస్మస్ పాటలతో అందరూ పిల్లలు సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, చిలువేరు శ్రీనివాస్, ఎలిజబెత్ అరుణ్ కుమార్, రాజేశ్వరి, సుమన్, దేవయ్య అనిల్ రమేష్, విల్సన్, విక్కీ, పౌల్ కిరణ్, తేజ్, హర్షవర్ధన్, శైలజ పాల్గొన్నారు

## సమ్మర్ యాక్షన్ ప్లాన్ కో ఆర్డినేషన్ మీటింగు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ టీజీ ఎన్పీడీసీ ఎల్ ఎస్ఈ కార్యాలయంలో సమ్మర్ సోమవారం యాక్షన్ ప్లాన్‌కో ఆర్డినేషన్ సమావేశం జరిగింది. రాబోయే వేసవికాలంలో చేయవలసిన కార్యక్రమాల గురించి ట్రాన్స్కో ఎస్ఈ శ్రీనివాస్, టీజీ ఎన్పీడీసీఎల్ కంబైన్డ్ సర్కిల్ ఎస్ఈ ఎం.రమేష్ బాబు, కే.మాధవరావు, సాలియా నాయక్‌లు సమావేశం ఏర్పాటు చేసుకొని 220 కెవి సబ్ స్టేషన్లు, 132 కెవి సబ్ స్టేషన్లు, పి టి ఆర్ ల ఎనాన్స్మెంటు, అదనపు పి టి ఆర్ లు ఏర్పాటు, కొత్త బ్రేకర్లు, కొత్త లైనులు ఏర్పాట్ల గురించి, తదితర అంశాలపై కోఆర్డినేషన్ చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఈలు విజయేందర్ రెడ్డి, తిరుపతి, లక్ష్మారెడ్డి, చంద్రమౌళి, రాజిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సంపత్ ప్రసాదు వి.ఎస్.రావు రఘు గంగారాం ప్రభాకర్ ఏడీలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన రాజన్న ఆలయం

● కార్తీక చివరి సోమవారం భక్తుల రద్దీ ● - ఆలయంలో ధీపాలు వెలిగించిన భక్తులు



సూర్య వేములవాడ

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం కార్తీక చివరి సోమవారం భక్తులతో కిక్కిరిసింది. వేకువ జమునే భక్తులు ధర్మగుండ పుష్కరిలో పుణ్యస్నాల ఆచరించారు. స్వామి వారికి ప్రీతికరమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం క్యూలైనలో వేచియుండి స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ముక్కంటి సన్నిధిలో మహిళలు దీపాలు వెలిగించి, బ్రాహ్మణులకు దీపదానం చేశారు. స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్తిక దీపోత్సవం లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. దాదాపు 80 వేల మంది భక్తులు రాజన్నను దర్శించుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.









ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు

## అధిక ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పరిష్కరించాలి

- ప్రజావాణి ఫిర్యాదులు 35 - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత (రెవెన్యూ ) అదనపు కలెక్టర్ (ఏసిఎల్బి) గౌతమ్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తు దారుని సమస్య పై వచ్చే అర్జీలను ఆయా సంబందిత శాఖల అదికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకుని అర్జీ దారునికి తెలియజేయాలని అన్నారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్ లత, రెవెన్యూ అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి , జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవో లు , మధు సుధన్, ఎన్. శ్రీనివాస్, జివాకర్ , కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, డిఆర్డిఏ రఘు వరణ్ వివిధ సంబందిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - 110 దరఖాస్తుల స్వీకరణ

సూర్య రాజన్న సిరిసిల్ల.

సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణి లో వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయా శాఖలకు



కలిపి మొత్తం 110 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 50, ఎంపీడీవో తంగళ్ళపల్లి 3, ఇల్లంతకుంట 2, వేములవాడ 2, వేములవాడ రూరల్ 1, ముస్తాబాద్ 4, రుద్రంగి 1, చందుర్తి 1, కోనరావుపేట 2, బోయిన్పల్లి ఎంపీడీవో కార్యాలయానికి 1, జిల్లా పౌర సరఫరాల అధికారి 4, జిల్లా వైద్యాధికారి 2,ఆర్ అండ్ బీ 2, ఎస్ డీ సీ, ఉపాధి కల్పన శాఖకు 8, మున్సిపల్ సిరిసిల్ల 2, డీపీ ఆర్ఈ, ఎక్సైజ్, నీటి పారుదల శాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, డీఆర్డీఓ, జిల్లా పశివైద్యాధికారి ఒకటి చొప్పున, విద్యాశాఖకు 2, గనుల శాఖ 1,సెస్ 2, జడ్పీ సీఈవో 1, డీబీసీడీఓ 1 వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కమాన్‌పూర్‌లో పది తులాల బంగారం రూ.1.10 లక్షల నగదు చోరీ

- త్వరలోనే దొంగలను పట్టుకుంటాం
- గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు

సూర్య, సెంటినరీ కాలనీ

కమాన్ పూర్ మండల కేంద్రంలోని సాగి అంజలి ఇంట్లో జరిగిన దొంగత నంలో నిందితులను త్వరలోనే పట్టుకు ంటామని గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు అన్నారు. మండల కేంద్రంలోని సాగి అంజలి ఇంట్లో లేని సమయంలో దొంగలు పడి సుమారు 10 తులాల బంగారంతో పాటు రూ.1.10 లక్షల నగదును దొంగలు తస్కరించారు. దొంగతనం జరిగిన సాగి అంజలి ఇంటిని టూ–టౌన్ సీఐ ప్రసాద్ రావు తో పాటు స్థానిక ఎస్సై కొట్టే ప్రసాద్,సీ.సీ.ఎస్ ఎస్ఐ మామిడాల చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ గౌడ్ తో పాటు క్లూస్ టీం డాగ్ స్కాడ్ క్షుప్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ ప్రసాదరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని సీసీ కెమెరాలు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అలాగే డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ద్వారా ఆనవాళ్లను బట్టి దొంగలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ కోరారు.

## 99 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 24 నాటికి 99 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం సర్వే ఎన్యుమరేటర్ లు పెద్దపల్లి కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కుటుంబ సర్వే నిర్వహించారు. సర్వే సిబ్బందికి కలెక్టర్ పూర్తిగా సహకరిస్తూ వివరాలను తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 24 నాటికి మొత్తం 2 లక్షల 46 వేల 167 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 64 వేల 857 ఇండ్లు (100 శాతం), పట్టణ ప్రాంతాలలో 81, 310(97.37 శాతం) సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో పెండింగ్ సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పకడ్బందీగా భద్రపర్చాలని కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు తక్షణ న్యాయం అందించండి.

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.
- గ్రీవెన్స్ డే ఫిర్యాదుల పరిశీలన.

సూర్య జగిత్యాల ప్రతినిధి



సమస్యలతో పోలీస్ స్టేషన్ ఆశ్రయించే బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారు లను ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల వేతన ఖాతాలు తెరవడానికి సహకరించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టర్ల ఉద్యోగులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు సింగరేణి సంస్థ యాజమాన్యం, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు మధ్య కుదిరిన ఒప్పందం మేరకు కాంట్రాక్టర్లు తమ వద్ద పనిచేస్తున్న ఉద్యోగులచే హెచ్.డి.ఎఫ్.సి. వేతన ఖాతాలు తెరిపించి, ఉద్యోగుల నెలసరి వేతనాలు ఆ ఖాతాలలో జమ చేయడంలో కాంట్రాక్టర్లకు, ఒప్పంద ఉద్యోగులకు సహకారం అందించాలని హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు మేనేజర్లను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కోరారు. వేతన ఖాతాలు తెరిపించడానికి ప్రత్యేకంగా పర్సనల్ విభాగం అధికారి గుర్రం శ్రీహరిని నోడల్ ఆఫీసర్‌గా నియమించామని, కాంట్రాక్టర్లు ఖాతాలు తెరవడం లో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వారిని సంప్రదించాలని సూచించారు. సోమవారం నాడు జి.యం. కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత విభాగాధిపతులతో నిర్వహించిన సమావేశానికి హాజరైన హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు గోదావరిఖని, మంథని బ్రాంచ్ మేనేజర్లు విద్యాసాగర్, శ్రీకాంత్ లు వివిధ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల కాంట్రాక్టర్లు మాట్లాడుతూ వారి కరెంట్ అకౌంట్లు తెరవడానికి బ్యాంకులో సంప్రదించినప్పుడు సంబంధిత బ్యాంకు సిబ్బంది సహకరించట్లేదని వాపోయారు. అదేవిధంగా జీతాలు ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి కనీసంగా మూడు రోజులు తీసుకుంటున్నారని అన్నారు. తదుపరి బ్యాంకు మేనేజర్లు వారి దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, ముమ్ముందు ఏవైనా సమస్యలు ఎదురైతే వారిని సంప్రదిస్తే తక్షణమే స్పందించి పరిష్కారం చూపుతామని తెలిపారు. అంతే కాకుండా సంబంధిత అధికారులు గాని కాంట్రాక్టర్లు కానీ ముందుగా తెలియజేస్తే వారి వద్దకే బ్యాంకు సిబ్బందిని పంపించి ఖాతాలు తెరిపించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులు మాట్లాడుతూ కాంట్రాక్ట ర్లు వారి కరెంట్ అకౌంట్లు, ఉద్యోగుల వేతన ఖాతాలు సులభతర పద్ధతిలో తెరిపించేలాహెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, విభాగాధిపతులు రాజేంద్రకుమార్, సుదర్శనం, కళ్యాణ్ అధికారులు గుర్రం శ్రీహరి, మురళి, సాయి కృష్ణ, బ్యాంకు ప్రతినిధి ప్రభాకరన్, వివిధ విభాగాల కాంట్రాక్టర్లు, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# “ఆదర్శం” పచ్చిక వారి కుటుంబం

## - నిరుపేద విద్యా కుసుమాలకు చేయూత - లక్ష రూపాయల ఆర్థిక సాయం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన పచ్చిక సుగుణ-సదాశివరెడ్డి దంపతులు నిరుపేద విద్యా కుసుమాలకు తమ వంతు ఆర్థిక సహాయం అందిస్తూ చేదోడు వాదోడుగా నిలుస్తూ గ్రామంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. సోమవారం అదే గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ లో సీటు సాధించిన సిరికొండ హరిణి, బీటెక్ లో సీటు సాధించిన నిమ్మ స్వాతి లకు చదువుల ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ 50 వేల చొప్పున, మొత్తం ఒక్క లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అదేవిధంగా గ్రామానికి చెందిన ఉయ్యాల బాలకృష్ణ డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల అతనితో పాటు, నిమ్మ స్వాతి, సిరికొండ హరినిలను అభినందించి, వీరితోపాటు పలువురు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సీట్లు సాధించిన నిరుపేద విద్యార్థులకు ప్రోత్సాహకంగా సదాశివ రెడ్డి దంపతులు వారి కుమారులు రేవంత్ రెడ్డి ఆర్థిక సాయం అందించడం పట్ల గ్రామస్తులు పచ్చిక వారి కుటుంబాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు మాట్లాడుతూ పచ్చిక సదాశివరెడ్డి కుమారులు రేవంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లు ఉన్నత చదువులు చదివి వారి లాగానే చదువులో నైపుణ్యత కలిగి పేదరికంలో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు పెద్ద మనసుతో ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. పచ్చిక వారి కుటుంబం గ్రామానికే కాకుండా మండలానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, పచ్చిక వారి కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకొని మండలంలోని ఉన్నత స్థాయి వారు నిరుపేద విద్యార్థులకు చేదోడు వాదోడుగా నిలిచి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సందర్భంగా పచ్చిక వారి కుటుంబ సభ్యులను పలువురు నాయకులు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ లు పోన్నమనేని దేవేందర్ రావు,మాదాసి సతీష్, మాజీ ఎంపీటీసీ లు గూడేపు జనార్దన్ రెడ్డి, పోశాల సదానందం గౌడ్, మొగిలి సదానందం, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మార్కెట్ డైరెక్టర్ ఎనగంటి రవి, సునీల్, సాంబశివారెడ్డి, భాస్కర్, సాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు.





## అద్దెకు వాహనాలు నడుపుటకు టెండర్లు ఆహ్వానం

**-అధికార ప్రతినిధి అనిల్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో యూనిట్ రేట్ పద్ధతిన అద్దెకు వాహ నాలు నడుపుటకు టెండర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్జీ-2 ఏరి యాలోని ఓసీపీ-3, ఎస్టిఏంసి లో వాహనాలకై అద్దె ప్రాతిపదిక మీద నడుపుటకు టెండర్లు పిలువడం జరుగుతుందని తెలిపారు. ఒక టన్ను లేదా అంతకన్నా ఎక్కువ పికప్ వ్యాన్‌లు, మరియు హార్డ్ టాప్ జీపులు మొత్తం 8 వాహనాలు 3 సంవత్సరాల కాలానికి వాహనాలను నడుపుటకు టెండర్ల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ టెండర్ ఫారాల అమ్మకం ఆఖరు తేది:02.12.2024 సాయంత్రం 04-00 గంటల వరకు అని, టెండర్ ఫారాల సమర్పించుటకు ఆఖరు తేది:03.12.2024 మధ్యాహ్నం 12-00 గంటలలోగా అందజేయగలరని తెలిపారు. ఆర్జీ-2 ఏరియా పర్చేజ్ డిపార్ట్మెంట్ నుండి టెండర్ ఫారం లను రూ.500/- చెల్లించి పొందగలరని తెలిపారు. కావున అర్హత, ఆసక్తి గల వారు ఇందుకై దరఖాస్తు చేసుకోగలరని, పూర్తి వివరాలకు ఆర్జీ-2 జిఎం కార్యాలయంలోని పర్చేజ్ డిపార్ట్మెంట్ వారిని సంప్రదించాలని తెలిపారు.

## ఉత్తమ ఉపాధి కూలీలను సన్మానించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రజా పాలన విజయోత్సవ భాగంగా ఉత్తమ ఉపాధి కూలీలను సన్మానించడం జరుగుతుందని డీ.ఎల్.పీ ఓ కొమ్మెర సతీష్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఉపాధిహామీ కూలీలచే, సిబ్బందిచే ప్రత్యేక సమావేశాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళ వారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన విజయోత్స వాలు, భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఉపాధి హామీ కూలీ నుండి అత్యధిక పనిచేసిన వారికి సన్మానం అలాగే గ్రామ పంచాయ తీ మల్టీపర్పస్ వర్కర్ ను మొక్కల పెంపకంలో బాగా పనిచేసిన వాచ్ మెన్ ని సన్మానించడం జరుగుతుందని అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సంబరాల్లో భాగంగా ప్రతి అమృత్ సర్ ఓవర్ చెరువు వద్ద చెరువు వాడకం దారులతో కూలీలతో, ప్రభుత్వ అధికారులతో సంబరాలను నిర్వహించాలని అన్నారు. ఉదయం 11 గంటలకు రాజ్యాంగ పీఠికను చదివి వినిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఎంపీడీఓ కాటం భాస్కర్ ఉపాధి హామీ ఏపీఓ లావణ్య,కార్యదర్శిలు రాజ్ కుమార్, అంబటి శంకర్, బచ్చల ప్రసాద్, రామ్మోహన్, అమల, అమీనా, ప్రవళిక పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్‌లు జే.అరుణశ్రీ, డి.వేణులతో కలిసి పాల్గొని ప్రజల దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు కేటాయిస్తూ ప్రజల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ శాఖకు సంబంధించిన 6 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 19 దరఖాస్తులు మొత్తం 25 దరఖాస్తు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాంప్లింగ్ మజ్దూర్‌ను శాంప్లింగ్ అసిస్టెంట్‌గా మార్చాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని ఏఐటియుసి కార్యాలయంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావుకి అర్జీ-3 క్వాలిటీ డిపార్ట్మెంట్ వారు వినతి పత్రం అందచేశారు. శాంప్లింగ్ మజ్దూర్‌గా ఉన్న డిజిగ్నేషన్‌ను శాంప్లింగ్ అసిస్టెంట్‌గా మార్చాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ జూపాక రాంచెందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి, ఓసీపీ-1 సి.హెచ్.పి. ఫిట్ సెక్రటరీ గంధం శ్రీనివాస్, శాంప్లింగ్ డిపార్ట్మెంట్ గంప శ్రీనివాస్, చిప్ప రాజు, శశిధర్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల పాదయాత్రను విజయవంతం చేయాలి

**సూర్య ఓదెల**



ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేటు దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఈనెల 27 న కరీంనగర్ నుంచి వేములవాడ వరకు తలపెట్టిన విజయ సంకల్ప మహా పాదయాత్ర విజయవంతం చేయాలని, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలి పారు. కరీంనగర్ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఉదయం 11 గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. అనంతరం వేములవాడ రాజరాజేశ్వర స్వామికి మొక్కుల సమర్పించడం జరుగుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు, శాసనసభ్యుల నేతృత్వంలో ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పాదయాత్రలో ప్రతి తెలంగాణ తొలి మలి ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కందుల సదాశివ, కర్ర లక్ష్మారెడ్డి, మామిడి శంకరయ్య, తుమ్మల బాపు,జిగురు రాజేందర్, బండారి చంద్రయ్య,బేరం యాకయ్య, జంగం కొమురయ్య, తుమ్మల రమేష్, అమ్ముల శంకరయ్య, మల్లయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు... షీ టీమ్ ముందుంటుంది

**సూర్య, సెంటినరీ కాలనీ**



మహిళల భద్రతే షీ టీం లక్ష్యంని, ఎల్లవేళలా షీ-టీమ్ ముందుంటుందని షీ-టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. సోమవారం రామగుండం సీపీ ఆదేశాల మేరకు, షీ టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో కమాన్ పూర్, రొంపికుంట లోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్ లైన్ మోసా లపై, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్,ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాం తాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవ రైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్ లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరిం పులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుంచి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ-టీం సభ్యులు సురేష్, హెడ్ మాస్టర్ నిర్మల జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేతో బాధితులకు సత్వర న్యాయం

## - 21 ఫిర్యాదుల సేకరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్

సూర్య రాజన్న సిరిసిల్ల



జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించి గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రారంభించబడిన ఎస్పీ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సాగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల నుండి 21 ఫిర్యాదులను ఎస్పీ అఖిల్ మహాజన్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించినట్లు వెల్లడించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా బాధితులకు సత్వర న్యాయం అందించాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని వెల్లడించారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## అంబేద్కర్ స్టేడియంలో నారాయణ విద్యాసంస్థల స్పోర్ట్స్ మీట్

సూర్య కొత్తపల్లి



కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన నారాయణ విద్యా సంస్థల జోనల్ స్పోర్ట్స్ మీట్ జరిగింది. ఈ స్పోర్ట్స్ మీట్ లో అదనపు కలెక్టరు ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యశాఖాధికారి జనార్ధన్ రావు, కరీంనగర్ ఎంఎల్ఏ గంగుల కమలాకర్, స్పోర్ట్స్ జిల్లా అధికారి శ్రీనివాస్, నారాయణ GM గోపాలరెడ్డి, కరీంనగర్ జోన్ AGM చైతన్య రావు,RI సత్యం రావు, నారాయణ స్కూల్ ప్రిన్సిపల్స్ మరియు తదితరులు పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టరు మాట్లా డుతూ శారీరికంగా దృఢత్వం వుంటేనే మానసిక ఆరోగ్యం వుంటుం దని ప్రతిఒక్కరు స్పోర్ట్స్ పై దృష్టి సాధించాలని అన్నారు. డీ ఈ ఓ జనార్ధన్ రావు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కరీంనగర్ నారాయణ స్కూల్ ప్రిన్సపాల్ భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుపతి రెడ్డికి ఘన సన్మానం

### - యువత రాజకీయాల్లోకి రావాలన్నా తిరుపతిరెడ్డి

సూర్య చిగురుమామిడి



చిగురుమామిడి మండలం సుందరగిరిలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డిని చిగురుమామిడి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డి యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసేన ప్రతి కార్యకర్తకు నాయకునికి తగిన గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని తెలిపారు. దశబ్దాల కాలంగా పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేసిన తిరుపతి రెడ్డిని గుర్తించి పార్టీ అధిష్టానం మంత్రి పొన్నం ప్రభాకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చెయలని రైతన్నల సంక్షేమము కోసం నిరంతరం కృషి చేయాలని రెడ్డి యాదగిరి వెల్లడించారు. కంది తిరుపతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని యువతకు తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంతల మైపాల్ రెడ్డి,వరుకొలు సంతోష్ కుమార్, యువజన హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి,మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బోయిని వేణు గోపాల్,మండల నాయకులు జిల్లాల రమేష్,గొట్టే రఘు బాబు,వడియాల సంతోష్ రెడ్డి,కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు వడియాల సుధాకర్ రెడ్డి,గ్రామ యూత్ నాయకులు శ్రీనివాస్,బోయిని సంపత్ పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలింతలకు, గర్భిణీలకు అవగాహన

సూర్య, వీణవంక



వీణవంక మండలం చలూరు గ్రామంలో అంగన్ వాడి సెంటర్ - 1 లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిక కేంద్రం మహిళలకు, బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్టులు శైలజ, కవిత మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షత చూపరాదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, అబార్షన్ చేయించుకోవాలని, ఒత్తిడి చేస్తే 1098 నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు. అలాగే గర్భిణీలకు, బాలింతలకు, పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. డి.హెచ్.ఈ.డబ్ల్యు సేవలు, బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని, మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, వృద్ధుల హెల్ప్ లైన్ 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లు ఉపయోగించుకోవాలని తెలిపారు. అదే విధంగా మహిళలు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్స్ తాండ్ర సారమ్మ, కలకుంట్ల జ్యోతి, రామిడి రమ, ఆశ కార్యకర్త గాలిపెల్లి రజిత, గ్రామ సమైక్య అధ్యక్షురాలు సార్ల లలిత పాల్గొన్నారు.

## మండల స్థాయి టెడ్ ఎడ్ టాక్ పోటీలు

సూర్య సైదాపూర్



మండల కేంద్రంలోని వెనుక పల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి ఆంగ్లంపై టెడ్ ఎడ్ టాక్ పోటీలు నిర్వహించారు. మండలంలోని వెన్నంపల్లి నుండి ఇద్దరు విద్యార్థులు ఆకునూరు ఉన్నత పాఠశాల నుంచి ఒక్కరు ఆకునూరు కేజీబీవీ స్కూల్ నుండి ఒకరు సోమారం మోడల్ స్కూల్ నుండి ఒకరు మొత్తం ఐదుగురు విద్యార్థులు టెడ్ ఎడ్ టాక్ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ శ్రీనివాసరెడ్డి టెడ్ ఎడ్ టాక్ క్యూరేటర్ కర్ణం హనుమంతరావు లు మాట్లాడుతూ ఈనెల 9న మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల కు పోటీలు నిర్వహించగా ఐదుగురు విద్యార్థులను ఎన్నిక చేసామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆంగ్లంలో మాట్లాడేందుకు ఆంగ్లంపై పట్టు సాధించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి పారమిత స్కూల్ తో ఒప్పందం కుదుర్చుకొని ఈ కార్యక్రమాన్ని సోమవారం అన్ని మండల కేంద్రాలలో నిర్వహించారని అన్నారు. ఈనెల 29న జిల్లా స్థాయి ఎంపిక లిస్టును వెలువరుస్తామని అన్నారు. జిల్లా నుండి 40 మందిని ఎన్నిక చేసి రెండు రోజులపాటు పారమిత స్కూల్లో శిక్షణ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి టెడ్ ఎడ్ టాక్ క్యూరేటర్ హనుమంతరావు ఇఒచ్చార్జి ప్రధానోపాధ్యాయులు రఘురాములు ఆంగ్ల ఉపాధ్యాయులు వేముగంటి ప్రవీణ్ కుమార్ హన్మండ్ల భాస్కర్ రాజేశం జి సరిత డి సరిత తాటిపల్లి రజిని తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి

### - పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

సూర్య జగిత్యాల



కేంద్రప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని, పాత పెన్షన్ పథకంను పునరుద్ధరణకు పీ.ఎఫ్.ఆర్.డి.ఎ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 20 నుంచి డిసెంబర్ 26 వరకు కొనసాగనున్నపార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గౌరవ భృతిగా ప్రతి నెల పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలన్నారు. తమ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గత పదేళ్లుగా ప్రధాన మంత్రి,కేంద్ర ఆర్ధికమంత్రి లకు పోస్టు కార్డుల ద్వారా వినతులు రాసి పంపిస్తున్నామన్నారు. ఢిల్లీ వెళ్లి పలు మార్లు జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసి కేంద్ర మంత్రులను కలిసి పెన్షనర్లకు ప్రతి నెలా ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరామన్నారు. టీ పెన్షనర్స్ జిల్లా శాఖ కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి వేల్మల ప్రకాష్ రావు, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, దిండిగాల విఠల్,పిఅశోక్ రావు, సత్యనారాయణ, ఉప్పుగల్ల మురళీధర్, ఎం.డి.యాకూబ్,కండ్లే గంగాధర్,సొదరి దుబ్బేశం,పబ్బా శివానందం,రాజ్ మోహన్, వివిధ మండలాల పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీడికే-7 ఎల్ఇపి గనిని సందర్శించిన జీఎం

సూర్య, సెంటినరీ కాలనీ



ఆర్జీ-2 జీడికే-7 ఎల్ఇపి గనిని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య సందర్శించారు. ఏరియా జనరల్ మేనేజర్గా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా జీడికే-7 ఎల్ఇపి గనికి వచ్చిన బి.వెంకటయ్యను, ఎస్ఓటు జీఎం ఏం.రాముడుని గని అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. మూతపడిన ఈ గని రక్షణ పరమైన చర్యలను అధికారులను అడిగి తెలుసుకొని, గని లోనికి దిగి పరిశీలించారు. అలాగే త్వరలో జరగనున్న జాతీయ రెస్క్యూ పోటీలకు జీడికే 7 ఎల్ఇపి గనిలో సింగరేణి జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న జట్టు సభ్యుల రెస్క్యూ సాధనకు వారు తిలకించారు. వారి వెంట ఓసిపి3 ప్రాజెక్ట్ అధికారి సుంకరి మధుసూదన్, వకీల్ పల్లి గని ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, గని మేనేజర్ సురేష్ బాబు, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్ తదితరులున్నారు.

## గాలిపల్లి హైస్కూల్లోని నర్సరీ తొలగించాలి

### - ఎంపిడిఓకి ఈతరం సభ్యుల వినతి

సూర్య, ఇల్లంతకుంట



మండలంలోని గాలిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గత కొంత కాలంగా విత్తనాలు వేసి మొక్కలను పెంచే నర్సరీని తొల గించాలని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శశికళకు గాలిపల్లి ఈ తరం యువజన సంఘం అధ్యక్షులు గోవికారి నరేష్, సభ్యులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మైదానం ఏర్పాటు చేసిన నర్సరీలో పాములు,తెళ్లు సంచరిస్తూ కనబడుతున్నాయని, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నట్లు వివరించారు. విద్యార్థుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నర్సరీని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. విద్యార్థుల భవిష్యత్ ప్రయోజనాల కోసం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ చూపి నర్సరీ తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని విద్యార్థుల తల్లదండ్రులు వేడుకుంటున్నారు. ఈతరం యువజన సంఘం సభ్యులు కోరారు.

## రెండు గ్రామాల్లో ప్రజాపాలన కళా యాత్ర

సూర్య, ఇల్లంతకుంట



మండలంలోని పెద్ద లింగాపూర్, అనంతారం గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్రను నిర్వహించారు. ఈ నెల 19 నుండీ డిసెంబర్ 7 వరకు కొనసాగే కళా యాత్రలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుందని,గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500లకు సిలిం డర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల వరకు పెంచన వాటిపై ఆటపాటలతో ఆకట్టుకు న్నాయి. నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణించాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణించాలని స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభం చేయడం జరిగిందని,ప్రభుత్వం మొదటి సంవత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర వివరించారు. ఈకార్యక్రమంలోజిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకా రులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంత దుపుల గణేష్, పూదూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వైద్యులపై టీజీఎంసి కొరడా

## -వేములవాడ,సిరిసిల్లలో నకిలీ వైద్యుల క్లినిక్స్ పై టీజీఎంసీ బృందం దాడులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో నకిలీ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కొరడా జరిపించింది. సోమవారం జిల్లాలోని సిరిసిల్ల,వేములవాడ పట్టణాలలో దాడులు నిర్వహించి అనుమతి లేకుండా వైద్యశాలలు నిర్వహిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసింది.తెలంగాణా వైద్య మండలి చైర్మన్ డా మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ లాలయ్య ఆదేశాల మేరకు సభ్యులు డాక్టర్ బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలోని యాంటీక్వేకరి బృందం పలు నకిలీ వైద్యుల సెంటర్స్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సిరిసిల్లలోని గోపాల్ నగర్ లో బాబా క్లినిక్ నిర్వహిస్తున్న మాదాసు లక్ష్మణ్, పోతుగల్ రోడ్డు ముస్తాబాద్ లో ముక్తార్ హాస్పిటల్ నిర్వహిస్తున్న ఆర్ఎంపి ముక్తర్ లతో పాటు వేములవాడలోని గాంధీ నగర్ కి చెందిన అశ్విని క్లినిక్ నిర్వహిస్తున్న బెజ్జంకి రవీందర్ లు అనుమతి లేకుండా క్లినిక్ లు నిర్వహిస్తూ విచ్చలవిడిగా యాంటీబయాటిక్ ఇంజక్షన్లు ఇస్తున్నట్లు గుర్తించారు. వీరి వద్ద హేతు బద్ధత లేకుండా రోగులకు ఇచ్చిన యాంటీబయాటిక్ ఇంజక్షన్లు వందల సంఖ్యలలో



బయటపడ్డాయి. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ లేకుండా,ఆధునిక వైద్యం చేయడానికి కనీస విద్య అర్హత లేకుండా కొంతమంది పదవ తరగతి మాత్రమే చదివిన వారు ఆర్ఎంపి వైద్యులుగా చలామణి అవుతూ ఐదు నుంచి పది బెడ్స్ వేసి ఇన్ పేషెంట్ వైద్యం కూడా చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. పలువురు నకిలీ వైద్యులు అల్లోపతి వైద్యం చేస్తూ పట్టుబడ్డారు. పలు సెంటర్స్ ఓపెన్ చేసి అర్హత లేకుండా వైద్యం చేస్తున్నారని టిజీఎంసి తనిఖీల్లో వెలుగులోకి వచ్చింది. తనిఖీలలో విచ్చలవిడిగా ఆంటిబయోటిక్స్, స్టెరోయిడ్స్ ఇస్తునట్టు గుర్తించిన అధికారులు తగు ఆధారాలు కూడా సేకరించారు. ఎన్ ఎం సి చట్టం 34,54 ప్రకారం వీరిపై కేసు నమోదు చేయనున్నారు. ఎన్ఎంసి చట్టం ప్రకారం విద్యార్హత లేకున్నా అల్లోపతి వైద్యం చేసినందుకు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయనున్నారు. ఇలాంటి నకిలీ వైద్యులపై ఇప్పటివరకు 300 కేసులు నమోదయాయని,త్వరలో కోర్టులో హాజరు పరిచి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని టీజీఎంసీ మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ వైద్య మండలి నేతృత్వంలో 30 బృందాలు రాష్ట్రమంతట ప్రతి జిల్లాలలో, ప్రతి గ్రామంలో తనిఖీలు కొనసాగిస్తున్నాయని, అర్హత లేకుండా వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్టు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్ట ప్రకారం అర్హత లేని వ్యక్తులకు ట్రైనింగ్ ఇవ్వడం, ప్రాక్టీస్ చేయడం చట్ట విరుద్ధమన్న ఆయన, గతంలో కూడా దేశంలో ఎక్కడ లేని విధంగా పలుసార్లు జి.ఒ లు ఇవ్వగా కోర్టులు ఆ జి.ఒ లను రద్దు చేసిందని గుర్తు చేసారు. ఈ తనిఖీలలో టీజీఎంసీ మెంబర్ డాక్టర్ బండారి రాజకుమార్, భరత్ తోపాటు ఆంటీ క్వాకరీ బృందం, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రిలో అర్హత లేని వైద్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## - డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి

**సూర్య కరీంనగర్ టౌన్**

ప్రైవేట్ ఆస్పత్రిలో అర్హత లేని వారు వైద్య చికిత్స అందిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులపై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి అన్నారు. స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పలిమేల సత్పతికి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ కలిసి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ పట్టణ కేంద్రం లో అర్హత లేని వైద్యులు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నెలకొల్పి వైద్యులుగా చలామణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ వివిధ రకాల రక్తపరీక్షలు సిటీ స్కాన్ ఎమ్మారై స్కాన్లు చేయిస్తూ ప్రజలను ఆర్థిక దోపిడీ చేస్తున్న ఆసుపత్రి అర్హత లేని వైద్యులను గుర్తించి శాఖపరమైన చర్యలు తీసుకోవడంలో జిల్లా వైద్యాధికారులు విఫలమయ్యారని ఆయన



అన్నారు. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్ 2019 తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రూల్స్ 2013 టి ఎం పి ఆర్ యాక్ట్ 1968 ప్రకారం అర్హత లేకుండా క్లినిక్లు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మెడికల్ కౌన్సిల్ స్పష్టం చేసిందని ఆయన గుర్తు చేశారు. ఎన్ఎంసి 2013 2019 లో సెక్షన్ 34 రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్ కాకుండా మరెవరు మెడిసిన్ ప్రాక్టీస్ చేయడం నిషేధం నిబంధనలు ఉల్లంఘించిన వారికి జైలు శిక్ష ఐదు లక్షల వరకు జరి మన విధించాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయని ఆయన గుర్తు చేశారు. కానీ ఆ నిబంధనకు విరుద్ధంగా డబ్బులు వ్యాపార దృక్పథంతో అర్హత లేని వైద్యులు ఆస్పత్రులు నెలకొల్పి భృణ హత్యలు వివిధ స్కాన్లు పేరుతో లక్షల్లో దోపిడీ చేస్తున్నా కానీ పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే జిల్లా వైద్యాధికారులు నిజనిర్ధారణ కమిటీ పెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తే ఇలాంటి సంఘటనలను అరికట్టవచ్చని ఆయన అన్నారు. ఇప్పటికైనా నిజం నిర్ధారణ కమిటీ పెట్టి నిబంధనలను పాటించని ఫైర్ సేఫ్టీ పార్కింగ్ స్థలాలు లేని ఆస్పత్రులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ నిరసన

## -మేజర్ గ్రామపంచాయతీ ముందు పురుగుమందు డబ్బాతో బైఠాయింపు

## -బిల్లులు చెల్లించకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరిక

**సూర్య గంభీరావుపేట**

పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సోమవారం కాంట్రాక్టర్ ఏనుగు కేశవరావు పురుగుమందు డబ్బాతో బైఠయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం మేజర్ గ్రామపంచాయతీ నిధులతో పంచాయతీ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ 4రూములు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టానని రూ. 12 లక్షలు చెల్లించారని మిగతా రూ.13 లక్షల 8వేల రూపాయలు పెండింగులో ఉన్నాయన్నారు. జనవరి 30న సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో మేజర్ గ్రామపంచాయతీ



సర్పంచ్ శ్రీధర్ పంతులుతో కలిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఐదు నెలల క్రితం గ్రామపంచాయతీకి రూపాయలు 10 లక్షల 54వేలు నిధులు జమ కావడం జరిగిందని, నాకు రావాల్సిన డబ్బులను గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న ఎంపీడీవో ఏ రాజేందర్ నాకు ఇవ్వకుండా మిగతా ముగ్గురి కాంట్రాక్టర్ల దగ్గర రూ.50వేల లంచం తీసుకుని వారికి ఇచ్చాడని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ చైర్మన్ కు ఫిర్యాదు కూడా చేశానని దాన్ని దృష్టిలో ఉంచుకొని నాకు రావలసిన డబ్బులను ఎంపీడీవో రాజేందర్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు రావాల్సిన డబ్బులు ఇచ్చేంతవరకు ఇక్కడ నుండి లేచేది లేదని,అధికారులు వెంటనే పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించకపోతే కుటుంబంతో సహ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.



# కాంగ్రెస్ర్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## - చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మధురానగర్ మాజీ సర్పంచ్ వేముల లావణ్య అంజి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో కి చేరడంతో కరీంనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ లో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు కార్యకర్తల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీ లోకి వస్తున్నారని అన్నారు. వీరితో పాటు తాడెం మల్లారెడ్డి, గంగాధర వేణు, తూము రవి చేరారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్,జాగిరపు శ్రీనివాసరెడ్డి,అట్లా శేఖర్ రెడ్డి,తోట సంధ్య, పడితపల్లి కిషన్, కోల ప్రభాకర్,నాయకులు దాతు అంజి, పెంచాల చందు, పెరుక గవాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# చివరి శ్వాస ఉన్నంత సేపు సేవ చేస్తా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం కొడిమ్యాల మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ సియం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో నా ప్రాణం ఉన్నంత సేపు చొప్పదండి నియోజ కవర్గానికి సేవ చేస్తా అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన కొడి మ్యాల మండలంకు చెందిన దాదాపు 74 లక్షల విలువగల 73 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 180 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు లను స్థానిక గ్రామపంచాయతీ వద్ద లబ్ధిదారులకు పంపిణి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ పాలసీలో భాగంగా గల్ఫ్ లో మరణించిన కుటుంబాలకు చెక్కులను అందించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా కంట లో ప్రాణం ఉన్నంత సేపు చొప్పదండి నియోజకవర్గానికి సేవ చేస్తా అని తెలిపారు. భారత దేశంలో ఇరవై తొమ్మిది రాష్ట్రాలు ఉంటే కేవలం ఒక్క తెలంగాణ రాష్ట్ర%శీ% లోనే రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేశామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. పేదల కోసం రైతుల కోసం పని చేసే ప్రభుత్వం అని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తున్నాం అని తెలిపారు. ప్రజలు ప్రతి పక్షాల మాటలు నమ్మొద్దు అని అన్నారు.రానున్న రోజులలో పూర్తిగా ప్రజల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పని చేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు,పిసిసి కార్యవర్గ సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపిపి స్వర్ణలత, గుడి మల్లిఖార్జున్ రెడ్డి,పిడుగు ప్రభాకర్ రెడ్డి,జామల్పూరి రాజేందర్,నాగభూషణ్ రెడ్డి,,శోభన్, ,గోల్కొండ రాజు, గాజుల అజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**సూర్య పెగడపల్లి**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు మండలానికి పేరు ప్రఖ్యాతులు గాంచాలని పెగడపల్లి ఎస్సై సి.హెచ్ రవి కిరణ్ పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన వైష్ణవి స్కూల్ విద్యార్థులు ఆల్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ కరీంనగర్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిమ కనబరిచి పథకాలు సాధించిన బూరుగు అశ్విత్, హేమంత్, విక్రాంత్, భూమిక, ప్రహర్ష, సాయి మర్ధన్, ప్రవస్తి, మహిశ్రీ, శ్రీ హరన్, సహోజ్ఞ్నయ, లను సోమవారం ఎస్సై పోలీస్ స్టేషన్ అభినందన తెలియజేసి సన్మానించారు. ఇట్టి సందర్భంలో ఎస్.ఐ మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు క్రీడల్లో మరింత మెరుగ్గా రాణించి రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. సీనియర్ గ్రాండ్ మాస్టర్ కే వసంత్ కుమార్, కరాటే కోచ్ క్యాస రాజశేఖర్, పాదం కార్తీక్ అభినందనలు తెలియజేశారు.

# యాదవ సంఘం జిల్లా అడహాక్ కమిటీ ఏర్పాటు.

**- జిల్లా అధ్యక్షుడిగా మల్లేష్ యాదవ్**

**సూర్య, రాయికల్**



యాదవ సంఘం జిల్లా స్థాయి సమావేశాన్ని రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించి,యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా గనవేని మల్లేష్ యాదవ్,అడహాక్ కమిటీ జిల్లా సలహా దారులుగా తొట్ల చిన్నయ్య యాదవ్,రెబ్బాస్ మల్లయ్య యాదవ్,కొలుముల రమణ యాదవ్,బల్కం మల్లేష్ యాదవ్,దండవేణి మల్లయ్య యాదవ్,ముక్కెర శేఖర్ యాదవ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గా మాధం వినోద్ యాదవ్,అంకం శంకర్ యాదవ్,కొక్కెర శేఖర్ యాదవ్,చిర్రం ప్రకాష్ యాదవ్ లతో పాటు జిల్లాలోని మండలాలు అన్నిటికీ ఇన్చార్జిలుగా పలువురిని సమావేశంలో పాల్గొన్న సంఘ సభ్యులు సమిష్టిగా ఎన్నుకోవడం జరిగిందని అడహాక్ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కమిటీ సభ్యులు వారి వారి మండలాలలో మిగతా యాదవులను కలుపుకుని సంఘ బలోపేతం,సభ్యత్వం గురించి తెలియచేసి జిల్లాలోని అన్ని గ్రామాలలో అందరికి తెలియచేసి సభ్యత్వం చేయించాలని నిర్ణయించినట్లు సభ్యత్వ రుసుము 200/- రూపాయలు గా నిర్ణయించడం జరిగిందని, సభ్యత్వాలు పూర్తి చేసి సభ్యత్వం తీసుకున్న సభ్యుల ఓటింగ్ ద్వార జిల్లా మండల కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. మొదటి సభ్యత్వాలను అలిశెట్టి భుచ్చి రాములు, తొట్ల చిన్నయ్య యాదవులకు అందించి సభ్యత్వాల డ్రైవ్ ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి కొప్పుల పరామర్శ

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ంలో వివిధ గ్రామంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పరామర్శించారు. వెల్గటూర్ మండల మన తెలంగాణ దినపత్రిక విలేకరి జక్కాపురం లక్ష్మణా స్వామి తల్లి జక్కాపురం సత్తెమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. స్తంభంపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ జక్కుల మహేందర్ మృతి చెందగా చిత్రపటానికి మాజీ మంత్రి పూల మాల వేసి నివాళి అర్పించారు. అలాగే పసిగామ గ్రామ బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తె వెంకన్న తండ్రి అనారోగ్యం తో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరమర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం తాళ్లకోత్తపేట గ్రామా మాజీ సర్పంచ్ ద్యావనపల్లి లక్ష్మి కి కంటి శాస్త్ర చికిత్స జరుగ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు.ఆయన వెంట వెల్గటూర్, ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రామచంద్రం గౌడ్, సింహాచలం జగన్, ప్రధానకార్యదర్శి జూపాక కుమార్.రంగు తిరుపతి,ఎండి రియాజ్,సుంచు మల్లేష్, బిడారి తిరుపతి, బందెల నర్సయ్య,కొప్పుల సురేష్, బాబారాజు,సనీల్ దుర్గం కృష్ణ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షున్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిసగోని సత్యం ఇటీవల అనారోగ్యం చెంది ఆసుపత్రిలో చికిత్స పొంది సొంత నివాసానికి రాగ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం గుల్లకోట గ్రామంలో సత్యం ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆయనకు మనో ధైర్యాన్ని అందించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి ,ఏఎంసి డైరెక్టర్ దేవ మైపాల్ రెడ్డి భూసారపు భూమయ్య బిసగోని శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ భూసారపు రవి, గోని సురేష్ గోనె పరమేష్ బిసగోని తిరుపతి గౌడ్ బిసవోని రాజు గౌడ్ విసగొని అంజి గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**సూర్య మేడిపల్లి/బీమారం**



ఉమ్మడి మేడిపల్లి మండలంలోనీ కొండాపూర్,గోవింధారం గ్రామా లలో జిల్లా పశు గణ అభివృద్ధి సంస్థ,పశు సంవర్ధక శాఖ ఆద్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఈ ఓ ఎస్పీ రెడ్డి ఆదేశాల మేరకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాలను నిర్వహించారు.ఈ పశువైద్య శిబిరం లో గోపాల మిత్రులు పాల్గొని దూడల ప్రదర్శన నిర్వహిం చారు.ఈ శిబిరంలో స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ వెన్నెల శ్రీనివాస్, బద్దం రాజేందర్ రెడ్డి,గోపాల మిత్ర సూపర్వైజర్ శాదుల్ల ముఖ్య అతిధులుగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడ దూడలు పుట్టే లింగనిర్ధారణ సెక్స్ సార్టెడ్ సెమెన్ అందుబాటులో ఉందని,దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ శిబిరానికి కొండాపూర్ గ్రామంలో105, గోవింధ ారం గ్రామంలో 120 పశువులను రైతులు చికిత్స నిమిత్తం తీసుకు వచ్చారు.ఈ శిబిరాల్లో పశువులకు ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు పుల్లూరి దేవయ్య,బర్ల కిషన్,రవీందర్, లింగమూర్తి, బుచ్చయ్య,వెటర్నరీ అసిస్టెంట్లు లచయ్య,మురళీ లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**సూర్య మేడిపల్లి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా లోగల భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయటాన్ని నిరశిస్తూ సోమవారం రోజు మేడిపల్లి మండల కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అంబేద్కర్ సంఘం ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మేడిపల్లి మండల అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ బంగారు దీపక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రక్షణ లేనప్పుడు రాష్ట్రంలో దళితులకు రక్షణ ఉంటుందా అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాలకు,దళితులకు రక్షణ ఇచ్చు టలో పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.లేనియెడల పెద్దయెత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీమారం మండల ఎం ఆర్ పి ఎస్ ప్రెసిడెంట్ చిలివేరి వెంకటేష్,మేడిపల్లి ఎం ఆర్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మకిలి సురేష్,బహుజన వేదిక మండల ప్రెసిడెంట్ చిట్యాల అన్వేష్,వినయ్, రాకేశ్,సురేష్,నాగేంద్ర,డప్పు వినయ్,మకిలి నర్సయ్య,కొత్తూరు సుధీర్, దోమల అనిల్,మకిలి సుమిత్ లు పాల్గొన్నారు.

## రాయికల్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

**సూర్య, రాయికల్**



రాయికల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీస్ మండల నిర్మాణ కమిటీ ఇన్చార్జి పోడేటీ సునీల్ మాదిగ ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం మాదిగ,ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి ఉమ్మడిగా జిల్లా సమీక్ష సమావేశంలో తీసుకున్నటువంటి నిర్ణయంలో భాగంగా రాయికల్ నూతన మండల కమిటీ ఏర్పాటు చేసి,రానున్న రోజుల్లో ఎమ్మార్పీఎస్ ని బలోపేతం చేసి మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి రాయికల్ మండల అధ్యక్షులుగా దొబ్బల వేణు గోపాల్, అధికార ప్రతినిధిగా పాలెపు సురేష్, ఉపాధ్యక్షులుగా నక్క భీమేశ్,ప్రధాన కార్యదర్శిగా బెక్కం వెంకటేష్,ప్రచార కార్యదర్శిలుగా కండ్లపల్లి నరేష్,మారంపల్లి గంగారెడ్డి లను నియమించారు.

## ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ నీ కలిసిన గౌడ సంఘం నూతన కార్యవర్గం సభ్యులు.

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ గౌడ సంఘం నూతన కార్యవర్గం సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు సంఘానికి బోర్ మోటార్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేని కోరగా,సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బోర్ మోటార్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని రాయికల్ గౌడ సంఘం సభ్యులు కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ పట్టణ అధ్యక్షులు ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్,ఉప అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్,కోశాధికారి ప్రవీణ్,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల కళాకారుడు సతీష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ సాస్కృతిక సారథి నూతన చైర్ పర్సన్ గా నియమితులైన గద్దర్ కూతురు గుమ్మడి వెన్నెల సోమవారం హైదరాబాద్ లోని సాంస్కృతిక సారథి భవన్ లో ప్రమాణ స్వీకారం సందర్భంగా జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన ఉద్యమ కళాకారుడు మల్యాల సతీష్ కుమార్ కార్యక్రమానికి వెళ్లి చైర్ పర్సన్ వెన్నెల కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న కళాకారులు ఆనాడు ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన నిరుద్యోగ, నిరు పేద కళాకారులు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా వారిని ప్రభుత్వం ఆదుకొని వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని, అందుకు నూతన చైర్ పర్సన్ కృషి చేయాలని కోరారు. త్వరలో మళ్లీ జగిత్యాల జిల్లాకు చెందిన కలాకారులతో చైర్ పర్సన్ ను కలుస్తామని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య,రాయికల్5**

రైతులు పండించిన వారి ధాన్యంలో కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని రాయికల్ తహసిల్దార్ ఎంఏ ఖయ్యుం అన్నారు. రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారి కొనుగోలు కేంద్రంలో తహసిల్దార్ ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని,తద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని,అలాగే సన్నవడ్లకు బోనస్ కూడా ప్రభుత్వం అందజేస్తున్నదని ఇట్టి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఆత్రం బీర్సా, సీడ బీమ్ పరాచ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## హిందూ జన జాగరణ కోసం చేపట్టిన ధర్మ జాగరణ రథ యాత్ర

**సూర్య మల్యాల..**



తల్లి లాంటి హిందుమతం వదిలి ఇతర మతాల్లోకి మారడం చాలా తప్పు అని ధర్మ జాగరణ రథయాత్ర ప్రముఖ సిద్ధం మహేష్ అన్నారు జగిత్యాల జిల్లా నుండి చేపట్టిన ధర్మ జాగరణ రథయాత్ర సోమవారం మండలంలోని తాటిపల్లి గ్రామంలోకి చేరుకున్న సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద మహిళ లు మంగళ హారతి లు తో ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా రథ యాత్ర ప్రముఖ్ సిద్ధం మహేష్ మాట్లాడుతూ హైందవ ధర్మం ప్రపంచన్ని కూడా మేలుకొలుపు తుంటే మన ం ఇతర మతం వెంట పడటం వల్ల నష్ట పోవడం ఖాయం.. కావున ప్రతి హిందు వు కూడా తన సనాతన ధర్మం విశ్వ వ్యాప్తి చేయడానికి కంకణ బద్దులై పని చేయాలనిఅన్నారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బింగి జ్యోత్స్న వేణు,, కనపర్తి వాణి, అట్ల జ్యోతి రెడ్డి పంబాల రజినీ, అను షా, నక్క జ్యోతి, పూజిత, సరిత, భారతి, రచర్ల రాజేశ్వరి రమ, సుమ, లత,, గ్రామ బీజేపీ నాయకులు. వివేకానంద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ఈ నెల 29 30 వ తేదీల్లో జాతీయ స్థాయి వర్క్ షాప్

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని సీఎస్ఇ, సీఎస్ఎం విద్యార్థులు నవంబర్ 29, 30 తేదీల్లో జాతీయ స్థాయి వర్క్ షాప్ రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. వర్క్ షాప్ కు సంబంధించిన పోస్టర్, బ్రోచర్ ను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డా: చెరుకు శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు. మిషన్ లెర్నింగ్ అండ్ బిగ్ డేటా పై జరిగే వర్క్ షాప్ లో పాల్గొనే విద్యార్థులు 400 రూపాయల రిజిస్ట్రేషన్ చెల్లిస్తే,వీరికి భోజనంతో పాటు వసతి సౌకర్యం కల్పించనున్నట్లు స్టూడెంట్ కో-ఆర్డినేటర్స్ తెలిపారు. రిజిస్ట్రేషన్ కై 7981686589, 86883 68187 నెంబర్లకు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండ్ రవికుమార్, కన్వీనర్ పి. తిరుపతి, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు ఎ నరహరి, కె శ్రీనివాసరావు, ఎన్ వంశీకృష్ణ, జి.శ్రీధర్, స్టూడెంట్ కోఆర్డినేటర్లు సందీప్ కుమార్, అంకిత, దేవి శరణ్, సహస్ర తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ లో తప్పులు దొర్ల వద్దు

**-మంథని డిఎల్పీఓ సతీష్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ లో తప్పులు దొర్ల వద్దని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి (డీ.ఎల్.పి.ఓ) కొమ్మెర సతీష్ కోరారు. ఈ మేరకు రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న డేటా ఎంట్రీ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. రామగిరి మండలం లో ప్రభుత్వము సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే అంశాలపై సర్వే నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏనుమ్యూరేటర్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ బద్రి శైలజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర్వైజర్ లు పల్లె అనిత, పర్శుల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్,



ఆర్.ఐ లు కే. మహేష్,రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టె స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సి రాసపల్లి లక్ష్మణ్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ క్రమంలో రామగిరి మండలంలోని పూర్తి అయిన సర్వే ఫారం లను కంప్యూటర్ లో భద్రపరుస్తున్నారు. ఈ మేరకు గత మూడు రోజులుగా డేటా ఎంట్రీ పనులు వేగవంతంగా నడుస్తున్నాయని తెలిపారు. మండలం లో సర్వే దాదాపుగా పూర్తి కావచ్చింది. డోర్ లాక్ ఇల్లు మినహా అన్ని గృహాల సర్వే పూర్తి అయిందని తెలిపారు.

**కమాన్ పూర్ లో....**

సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ ఎంట్రీ సరిత గతిన చేయాలని మంత్రి డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కోరారు. సోమవారం కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఆన్లైన్ ఎంట్రీలను ఆయన పరిశీలించారు. కమాన్ పూర్ మండలం లో 9 గ్రామాల్లో 8975 దరఖాస్తులు రావడం జరిగిందని ఇందులో భాగంగా గత మూడు రోజులుగా జరుగుతున్న ఎంట్రీ లో ఇప్పటివరకు 11 95 దరఖాస్తులు ఎంట్రీ అయినట్లు ఆయన తెలిపారు. పై స్థాయి అధికారుల ఆదేశానుసారం వెంట వెంటనే ఎంట్రీ పూర్తి చేయాలని కోరారు. ఎంట్రీ రిపోర్ట్ వెంట వెంటనే పై అధికారులకు పంపించాలని ఆయన అన్నారు. ఆయన వెంట ఇన్చార్జి ఎంపీడీవో కాటం భాస్కర్ గ్రామ కార్యదర్శులు కుమార్, అంజటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 27న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా ను విజయవంతం చేయండి

**-ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ఈ నెల 27వ తేదీన జరిగే ధర్నా ను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ)రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ పిలుపునిచ్చారు. 8వ కాలనీ ఐఎఫ్టీయూ కార్యాలయంలో సులభ్ కార్మి కుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అశోక్. మాట్లా డుతూ సింగరేణి వ్యాప్తంగా సుమారు 200 సులబ్ కాంప్లెక్స్ లను సింగరేణి సంస్థ సులబ్ ఇంటర్నేషనల్ సంస్థకు ఇవ్వడం జరిగిందని, దీనివల్ల ఒక్కు కాంప్లెక్స్ కు సుమారు 25 వేల రూపాయలు సింగరేణి యాజమాన్యం సులభ్ ఇంటర్నేషనల్ సంస్థకు చెల్లిస్తుందన్నారు. కానీ



ఇక్కడ పనిచేస్తున్న కార్మికునికి 15000/- రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఈ సులబ్ కార్మికులు 30 రోజులు పనిచేస్తారు వీరికి నేటికీ పిఎఫ్, బోనస్, వైద్యం, ఇన్సూరెన్స్ ఎలాంటి చట్టబద్ధ హక్కులు అమలు కావడం లేదన్నారు. వీరు చేస్తున్న పని వల్ల రోగాల బారిన పడి కొంతమంది కార్మికులు చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయన్నారు. కానీ యాజమాన్యం, ఇంటర్నేషనల్ సంస్థ వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సులబ్ కార్మికుల సమస్యలను పలు దఫాలుగా సింగరేణి సీఅండ్ఎండి కి, డైరెక్టర్స్, జిఎం లకు వినిపించి నప్పటికీ పరిష్కారం కానందున తిరిగి ఈ నెల 27వ తేదీన కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సులబ్ కార్మికుల సమస్యల పరిష్కారానికై కొత్త గూడెం హెడ్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు నివ్వడం జరిగింది. ఈ సమావేశంలో సులబ్ కార్మికులు ఎస్.లలిత, కొయ్యల వెంకటమ్మ, కళమ్మ, సరోజన ,రాజేశ్వరి, వేముల రమేష్, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ కు వాణి విద్యార్థులు, ఉపాధ్యాయుడు ఎంపిక

**-అభినందనలు తెలిపిన కరస్పాండెంట్ దాసరి మనోహార్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ -2024కు సెంటినరీ కాలనీ లోని వాణి సెకండరీ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. తొమ్మిది మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సైన్స్ ఫెస్టివల్ లో దేశం మొత్తం నుండి వంద నమూనాలను ప్రదర్శన కొరకు ఎంపిక చేయగా అందులో వాణి విద్యార్థుల ' వర్టికల్ ఫార్మింగ్ ఇన్ సిటీస్' అనే వర్కింగ్ నమూనా ఒకటి . నవంబర్ 30వ తేదీ నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు ఐఐటీ గౌహతి లో నిర్వహించే ఐడియాస్ ఫర్ వికసిత్ భారత్ హ్యాకథాన్' లో వీరి ప్రదర్శన ఉండబోతోంది. ఈ ప్రదర్శనలో పాఠశాల 9వ తరగతి విద్యార్థులు బి. జాగృత్, ఓ.రినేష్, యు.రిషి కుమార్ పాల్గొననున్నారు .భారత ప్రధాన మంచి చేతుల మీదుగా ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనలో వాణి సెకండరీ స్కూల్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు దూసి కొండిన్య "ఫిజిక్స్ ఎరౌండ్ అజ్" అనే అంశంపై ఉపన్యసించనున్నాడు. ఈ కార్యక్రమంలో ఉపన్యసించే వారిలో దక్షిణ భారతదేశం నుండి వాణి సెకండరీ స్కూల్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కొండన్య ఒక్కడే ఉండడం విశేషం. ఈయన సి ఎస్ ఐ ఆర్ బెంగళూరు, తమిళనాడు ప్రభుత్వ అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు ప్రస్తుతం రిసోర్స్ పర్సన్ గా ఉన్నాడు.ఈ సందర్భంగా సోమవారం వాణి సెకండరీ స్కూల్ కరస్పాండెంట్ దాసరి మనోహార్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె . శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయున్ని విద్యార్థులను అభినందించారు.



# కార్తీకమాసం చివరి సోమవారం మార్మోగిన శివనామ స్మరణ

**సూర్య, జూలపల్లి**

మండల కేంద్రంలోని పవిత్ర శైవ క్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో కార్తీక మాసం చివరి సోమ





వారం సందర్భంగా శివనామ స్మరణ ఆలయంలో వేకువ జామునే ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఆది దేవుడైన పరమేశ్వరుడికి ప్రీతికరమైన కార్తీకమాసం చివరి సోమవారం భక్తులు వేకువజాము నుంచే ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అంతటి పవిత్ర కార్తీకమాసంలో చివరి సోమవారం కావడంతో పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించి సకల కష్టాలను తొలగించి ఆయురారోగ్యాలతో, పాడి పంటలు,ఐశ్వర్య వృద్ధి చెందాలని భక్తులు వేడుకున్నారు. కార్తీక మాస చివరి సోమవారం పురస్కరించు కొని దేవాలయ ఆవరణలో భక్తులకు బెజ్జంకి జలజ - రమేష్ దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బీజేపీ నాయకులు

**సూర్య, బుగ్గారం**

మండలంలోని వెల్గొండ గ్రామానికి చెందిన చొప్పరి వెంకటేష్ మధ్యకా లంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కిడ్నీ , ఇతర కొన్ని అవయవాల సమస్య తో హైదరాబాద్ లోని అపోలో హాస్పిటల్ లో చికిత్స



పొందుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన వారి పరిస్థితి తెలుసుకొని నేరేళ్ళ, గోవింద్ పల్లె బిజెపి గ్రామశాఖ నాయకులు కలిసి డబ్బులు జమ చేసి 11300 రూపాయలు నగదు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# రామగిరి ఖిల్లా ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్ కు 218 ఎకరాల భూమి

**-అత్యధికంగా మేడిపల్లి శివారులోని భూమి-27 నుంచి సర్వే ప్రారంభం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి మేడిపల్లి శివారులో పట్టా, ప్రభుత్వ, అసైన్డ్ భూములు 218.20 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ కారిడార్ కు తీసుకోవడానికి ప్రతిపాదనలు తయారవుతున్నాయి. ఇండస్ట్రియల్ కారిడార్ కు భూమి కావాలని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, కరీంనగర్ జోన్ ప్రతిపాదనలు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు పంపించారు. దీంతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్ ఆదేశాలతో రామగిరి తహసీల్దార్ బొర్కారి రామచంద్రరావు ప్రతిపాదనలు తయారు చేశారు. రామగిరి ఖిల్లా ప్రాంతంలోని మేడిపల్లి శివారులో 52 సీరియల్ నెంబర్లలో సర్వే నెంబర్ 71 నుంచి 183 వరకు 178.22 ఎకరాల పట్టా/అసైన్డ్ భూములను తీసుకోవడానికి ప్రతిపాదనలు తయారు చేశారు. సర్వే నెంబర్ 140, 142,143,156 లో 39.38 ఎకరాల ప్రభుత్వ భూమిని తీసుకోనున్నారు.ఈ మేరకు వీటి వివరాలను రైతులకు తెలియజేయడానికి అన్ని వాట్సప్ గ్రూపులలో వైరల్ చేశారు. 2017 ల్యాండ్ ఏక్విజేషన్ చట్టం ప్రకారం మార్కెట్ విలువ కట్టించే అవకాశం ఉంది. కాగ ఈనెల 27వ తేదీ నుంచి రెవెన్యూ అధికారులు సర్వే ప్రారంభిస్తారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాలతో భూమి వివరాలను అందించామని మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్ తెలిపారు.



# ధర్మ సమాజ్ ఆధ్వర్యంలో ధర్నా

**సూర్య, సిరిసిల్ల టౌన్**

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పేద,మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశారు.మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ స్పందించాలని ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు.తెలంగాణ రాష్ట్రంలో 90% పేద,మధ్య తరగతి వర్గాలైన బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఈబిసి ప్రజలు ఉన్నారని,దాదాపుగా కోటి కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు విద్యా,వైద్యం, ఉపాధి,భూమి,ఇల్లుల సమస్యలను పరిష్కరించ దం కోసం డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ధర్నా చేయడం జరిగిందన్నారు.పేద విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని, ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించా లని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఎడపెల్లి బాబు మహారాజ్,ఉల్లెందుల అరుణ్ మహారాజ్,కేసుగాని పరమేశ్వరి మహారాణి,బడే అమర్ మహారాజ్, భీమ్ ప్రకాష్ మహారాజ్,భీమ్ కీర్తన మహారాణి, కవ్వంపెల్లి గోవర్ధన్ మహారాజ్,కుర్మ సురేష్ మహారాజ్,కుడుకల మధు మహారాజ్,కుంటాల ప్రవీణ్ మహారాజ్,కుంటాల పోచయ్య లు పాల్గొన్నారు.

# రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య,హుజురాబాద్**



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో రైతులకు ఎలాంటి ప్రయోజనం చేయకపోవడమే కాకుండా రుణమాఫీ చేయక దగా చేసిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక ఇతరులపై నెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రైతుబంధు పథకం డబ్బులు నేటి వరకు రైతులకు ఇవ్వలేదని సమావేశాలు కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. దీనికి తోడు రైతు వారోత్సవాలు చేసుకునే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేసిన ఆరోపణలో ఎలాంటి నిజాలు లేవని ఆయన అన్నారు. నాటి సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం ఆరాటపడ్డారని నేటి సీఎం రేవంత్ రెడ్డి రైతులను దగా చేస్తున్నారని అన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం ఏ నవంబర్ 26

**- సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి - ప్రాథమిక హక్కులు, - సామాజిక, ఆర్థిక అసమానతల అంతంకై - రిజర్వేషన్లు**

**- బాధ్యతాయుత ప్రవర్తనకై - ప్రాథమిక విధులు, - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు సూచనలకై - ఆదేశిక సూత్రాలు**

**- పరిపాలన వికేంద్రీకరణకై - స్థానిక ప్రభుత్వాలు, - ఓటు పెట్టెలో నుండి ప్రజలే పాలనకై - ప్రజాస్వామ్యం, ఎన్నికలు**

**- మనిషిని మనిషిగా తీర్చిదిద్దేందుకై - నిర్బంధ విద్య**






రాజ్యాంగ ప్రాధాన్యం,అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో,విద్యార్థుల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యం,రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచి సమాజం పట్ల,ప్రజాస్వామ్యం పట్ల పౌరులలో గౌరవభావాన్ని పెంచి,రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి పౌరునిలో తన విద్యుక్త ధర్మాన్ని గుర్తురిగేలా చేసి, ప్రజాస్వామ్య విజయానికి పునాదులు వేయాలనే సంకల్పంతో 2015లో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సర్కార్ అంబేద్కర్ 125 జయంతి సందర్భంగా రాజ్యాంగ రచనలో వారి విశిష్ట కృషికి గుర్తుగా సమానత్వ జ్ఞాపక దగ్గర అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేస్తూ నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా జరపాలని అధికారికంగా ప్రకటించింది.96.88 కోట్ల మంది ఓటర్లు కలిగి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. 448 ఆర్టికల్స్, 22 భాగాలు, 12 షెడ్యూల్స్ కలిగి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం. రాజ్యాంగ రచనకు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టి 1949 నవంబర్ 26న ఆమోదించబడినందున సంవిధాన్ దివస్ గా ప్రకటించి దేశవ్యాప్తంగా యూనివర్సిటీలో కాలేజీల్లో పాఠశాలల్లో రాజ్యాంగం పై ప్రసంగాలు,డిబేట్లు నిర్వహించడం ద్వారా రాజ్యాంగం పై అవగాహన కల్పిస్తుంది ప్రభుత్వం.

### - ప్రాథమిక హక్కులు

పౌరులు తమ సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి,బాధ్యత కలిగిన పౌరులుగా హుందాగా జీవించడానికి గాను సమానత్వపు హక్కు, స్వాతంత్రపు హక్కు, పీడనాన్ని నిరోధించే హక్కు, మత స్వతంత్రపు హక్కు,సాంస్కృతిక విద్యాభిషేక హక్కు, రాజ్యాంగ పరిహార హక్కులను ప్రసాదించింది.ప్రాథమిక హక్కుల్లో ఆర్టికల్ 21లో పొందుపరిచిన జీవించే హక్కు అత్యంత ముఖ్యమైనది.ఎమర్జెన్సీ టైంలో కూడా రద్దు కాబడిని ఏకైక హక్కు ఇది.జీవించే హక్కులో భాగంగా మనిషిని మనిషిగా రూపుదిదెందుకై నిర్బంధ విద్య హక్కును,స్వేచ్ఛగా జీవించేందుకై వ్యక్తిగత గోప్యత హక్కును, ఆకలి చావులను నివారించేందుకై ఆహార భద్రత హక్కులను అంతర్భాగంగా చేర్చారు.ఆర్టికల్ 17 అంటారని తనాన్ని నిషేధించి సామాజిక న్యాయాన్ని అందిస్తుంది. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ విధానాన్ని పొందుపరిచి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆర్టికల్ 15(5),16(4)పెద్దపీట వేస్తున్నాయి.42వ రాజ్యాంగ సవరణ 1976 ద్వారా రాజ్యాంగ పీఠికకు లౌకిక పదాన్ని చేర్చి విభిన్న మతాలకు సమ ప్రాధాన్యత కల్పించి భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించి సుస్థిర దేశంగా నిలిపిన ఒకే ఒక్క రాజ్యాంగం భారత రాజ్యాంగం.ఆర్టికల్ 25 - 28 మత స్వేచ్ఛను తెలియజేస్తున్నాయి.ఆర్టికల్ 14 చట్టం ముందు సమానత్వాన్ని ప్రతిపాదిస్తుంది.

### - సుప్రీంకోర్టు కీలక తీర్పులు

- ఉన్నికృష్ణన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కేసులో విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించాలని స్పష్టం చేసింది.
- ఏకే గోపాల్ అనే వర్సెస్ మద్రాస్ కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేసే ముందు అందుకు కారణాలు వివరించాలని తీర్పునిచ్చింది.
- కేశవనంద భారతి వర్సెస్ కేరళ కేసులో రాజ్యాంగంలోని ఏదైనా భాగాన్ని సవరించే అధికారాన్ని పార్లమెంటుకు పునరుద్ధరించింది.

### - ప్రాథమిక విధులు

పౌరులలో క్రమశిక్షణ,దేశం పట్ల,సమాజం పట్ల పరిసరాల పట్ల బాధ్యతను పెంపొందించాలనే లక్ష్యంతో 42వ రాజ్యాంగ సవరణ 1976లో రాజ్యాంగంలో 10 ప్రాథమిక విధులను పొందుపరిచారు.

### - ముఖ్యమైన విధులు

- రాజ్యాంగాన్ని జాతీయ పథకాన్ని జాతీయ గీతాన్ని గౌరవించుట.
- భారత సార్వభౌమత్వం ఏకత్వం సమగ్రతను పెంపొందించుట.
- శాస్త్రీయ దృక్పథం అలవర్చుకొనుట.
- అవసరమైనప్పుడు దేశ సేవకు సిద్ధంగా ఉండుట.
- ప్రకృతి సంరక్షణ, ప్రాణికొడిపట్ల దయ.
- సంస్కృతి వారసత్వ పరిరక్షణ.
- 86వ రాజ్యాంగ సవరణ 2002 ద్వారా తండ్రి గాని, సంరక్షకుడు గాని తమ బిడ్డలకు 6-14 వయసు వరకు విద్య బోధన విధిగా అందించాలని 11వ విధిని రాజ్యాంగంలో పొందుపరిచారు.
- ముఖ్యమైన సుప్రీంకోర్టు తీర్పులు
- శ్రీ రంగనాథ్ మిశ్రా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సామాజిక మరియు చట్టపరమైన ఆంక్షల ద్వారా ప్రాథమిక విధులను సమర్థించాలని తీర్పు చెప్పింది.
- జావిద్ వర్సెస్ హర్యానా రాష్ట్రం కేసులో సమాజ పురోగతికి ప్రాథమిక హక్కులు ఎంత అవసరమో ప్రాథమిక విధులు కూడా అంతే అవసరమని విధుల ఆవశ్యకతను నొక్కి చెప్పింది.

### - ఆదేశిక సూత్రాలు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం పరిపాలనలో ఇచ్చిన మార్గదర్శక సూత్రాలు ఇవి. రాజ్యం ప్రజల శ్రేయస్సు కొరకు, సామాజిక ఆర్థిక అభివృద్ధికి,సామాజిక న్యాయాన్ని పొందుటకు ఎల్లవేళలా పనిచేస్తుందని పౌరులకు ఆదేశిక సూత్రాలు భరోసా ఇస్తున్నాయి.

### - ముఖ్యమైన సూత్రాలు

- సామాజిక ఆర్థిక రాజకీయ ప్రజాస్వామ్యాన్ని,ప్రజాహిత రాజ్యాన్ని స్థాపించడం.
- ఆదాయ అసమానతలు తగ్గించడం.
- మత్తు పదార్థాలు, ఆరోగ్యానికి హానికరమైన మందుల నిషేధం.
- కనీస వేతనం,సమాన పనికి సమాన వేతనం అందించడం.
- ఉపాధి అవకాశాల కల్పన.
- ఉచిత విద్య వైద్య సదుపాయాల ఏర్పాటు.
- ప్రాచీన వారసత్వ పరిరక్షణ.
- అంతర్జాతీయ శాంతి రక్షణ న్యాయం ఇతర దేశాలతో స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పడం.
- 86వ రాజ్యాంగ సవరణ 2002 ద్వారా ఆర్టికల్ 21 ఏ లో 6-14 సంవత్సరాల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలని సవరణ చేశారు.

### - సుప్రీంకోర్టు తీర్పులు

- చంపకం దొరై రాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మద్రాస్ కేసులో నిర్దేశక సూత్రాలు ప్రాథమిక హక్కుల అధ్యయానికి అనుగుణంగా అనుబంధంగా అమలు చేయాలని ప్రభుత్వ విద్య,ఉద్యోగాలలో కుల ఆధారిత రిజర్వేషన్లు అందించాలని తీర్పునిచ్చింది.

### - ప్రజాస్వామ్య విజయానికి - పరిపాలన వికేంద్రీకరణ

పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా 73 మరియు 74 వ రాజ్యాంగ సవరణ 1992,1993 ద్వారా పట్టణ ప్రాంతాలలో నగర పాలన, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ అధికారాలను వదలాయిస్తూ రాజ్యాంగ హోదా కల్పించారు.పరిపాలనలో స్థానిక ప్రజలకు భాగస్వామ్యాన్ని కల్పిస్తూ సమాజంలోని అట్టడుగు వర్గాలకు స్థానిక నిర్ణయాధికారంలో భాగస్వామ్యం కల్పించడం,మహిళలకు 1/3 వంతు సీట్లను రిజర్వ్ చేయడం లక్ష్యంగా ఈ సవరణలు చేశారు.

పంచాయతీరాజ్ ఎన్నికల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం బీహార్.తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తో సహా 14 రాష్ట్రాలు ప్రస్తుతం బీహార్ ను అనుసరిస్తున్నాయి.ఆర్టికల్ 326 కుల,మత,వర్గ,భాష,ప్రాంత,స్త్రీ - పురుష భేదాలు లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును ప్రసాదిస్తుంది.ఆర్టికల్ 19 వాక్ స్వాతంత్రం,భావ ప్రకటన స్వేచ్ఛ,సంఘాలు మరియు సమూహాల ఏర్పాటు,శాంతియుతంగా సమావేశమయ్యే స్వేచ్ఛను అందించడం ద్వారా 50వ దశకంలో సింగిల్ పార్టీ డెమోక్రసీగా ఉన్న భారత ప్రజాస్వామ్యం నేడు బహుళ పార్టీ డెమోక్రసీగా అవతరించి ప్రజలకు వారి ఆసక్తులు, ఆలోచనల మేరకు ఛాయిస్ టు చూజ్ విధానాన్ని అందించి ప్రజాస్వామ్య విజయానికి పునాదులు వేసింది.



**- ముల్కల కుమార్**
8919422721

## వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించాలి

**- బొగ్గు నాణ్యత పై అధికారులతో సమీక్షా సమావేశం**

**- ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించాలని ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. బొగ్గు నాణ్యత పై ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఓసీపీ-3 అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్ పవర్ పాయింట్ ద్వారా రోజు వారి ఓసీపీ-3 బొగ్గు నాణ్యత వివరాలను తెలియజేశారు. సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు బొగ్గు నాణ్యత పై ప్రత్యేక దృష్టి సాధించాలన్న వారి సూచనలను అనుసరించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. బొగ్గులో మట్టి, షెల్ రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏరియా అధికారులకు సూచించారు. బొగ్గులో మట్టి, షెల్ రావడం వల్ల బొగ్గు గ్రేడ్ తగ్గి సంస్థకు నష్టం వాటిల్లుతుందని వారు అన్నారు. ఈ సమావేశములో ప్రాజెక్టు అధికారి ఎస్.మధుసూదన్, ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, కాలరీ మేనేజర్ భరత్ కుమార్, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఎస్ఇ సిహెచ్ పి సదానందం అడిషనల్ మేనేజర్లు నీలేష్ మహేంద్ర, రావుల పాపయ్య, గోపాలకృష్ణారెడ్డి, ఎస్.పాండే, మనోజ్ కుమార్, లక్షత్ కుమార్, ఎం.శ్రీనివాస్, డి.రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాష్ డ్రైవింగ్ తో వ్యక్తి మరణానికి కారణమైన నిందితునిపై కేసు నమోదు

**- సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ వ్యక్తి మరణానికి కారణమైన నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. తంగళ్ళపల్లి మండలం కేసీఆర్ నగర్ కు చెందిన మహమ్మద్ సిరాజ్(45) అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో గొల్లపల్లిలోని దర్గా దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా ఆటోలో సాంకేతిక లోపం తలెత్తడంతో సిరిసిల్ల కొత్తచెరువు వద్ద రోడ్డు పక్కన ఆటో నిలిపి మరమ్మతు చేస్తున్నాడు. అదే సమయంలో కొనరావుపేట మండలం నిమ్మ పెల్లి లో ఉంటున్న రాజస్థాన్ కు చెందిన కైలాస్ రామ్ అనే వ్యక్తి మద్యం మత్తులో రాష్ డ్రైవింగ్ చేస్తూ మహమ్మద్ సిరాజును ఢీకొట్టాడు. ఈ దుర్ఘటంలో తీవ్ర గాయాల పాలైన సిరాజ్ ఈనెల 18న కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య అఫ్రిన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి తన ప్రకటనలో తెలిపారు. మద్యం మత్తులో రాష్ డ్రైవింగ్కు పాల్పడుతూ మరణాలకు కారణమైనట్లయితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డిఎస్పీ హెచ్చరించారు.